www.suryaa.com
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 10 మార్చి 2025 | పేజీలు 12

# లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కలెక్టర్



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఆదివారం సాయంత్రం అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. కలెక్టర్ రాక సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలు కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు , చిత్రపటాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహచార్యులు, ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డిలు అందజేసి, పూల మాలలు వేసి శేష వస్త్రం కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎన్ వివి శర్మ, తహసిల్దార్ మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వేగంగా విస్తరిస్తున్న మునిసిపాలిటీలోని స్థలాలకు రెక్కలు వస్తున్నాయి. ధర వేలల్లో దాటి లక్షల్లో పలుకుతోంది దీంతో పట్టణ పరిధిలో ఆక్రమణదారులు కూడ అంతే వేగంగా రెక్కలు కట్టుకొని ఆక్రమణల కోసం వాలిపోతున్నారు. ఎక్కడ మునిసిపల్ రిజర్వు స్థలాలు కనిపిస్తాయా అని, భూతద్దాలు పెట్టి వెతుకుతూ రిజర్వు స్థలాలు ఆక్రమించుకొని మరి అమ్మేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. పరిరక్షించాల్సిన మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్లుమూసుకున్నారు. దీంతో కోట్లు విలువైన స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ ప్రణాళిక విభాగంలో కొందరు సిబ్బంది ధనదాహంతో అక్రమార్కుల తో చేతుల కలిపి విలువైన స్థలాల వివరాలు అందజేస్తు ఆక్రమణలకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు ఏకంగా మురికి కాలవలను ఆక్రమించి ఇళ్లు నిర్మాణాలు చేపట్టిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుడంటం గమనార్హం.

# ఆక్రమిస్తాం.. అమ్మేస్తాం!

గుత్తి, మేజర్ న్యూస్

- మునిసిపల్ రిజర్వు స్థలాలకు కరువైన రక్షణ
- రూ.10 కోట్లు విలువైన మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం
- కాలువలు కబ్జా.. ఇళ్ల నిర్మాణం
- టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు కీలకపాత్ర
- కనిపించని హెచ్చరిక బోర్డులు




## రిజర్వు స్థలాలకు దిక్కేది

గుత్తి రూ.10కోట్లు విలువైన మునిసిపాలిటీ స్థలాన్ని అక్రమించి ఇళ్లు నిర్మాణాలు చేటడుతున్నారు. సర్వ నెంబర్ 411.430 లోని స్థలం అన్యాక్రాంతం అవుతోంది. ఆధికారులు తేలిసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టాలేదు. అదేవిధంగా పట్టణంలో జంగాల కాలనీ, వివేకానంద నగర్, న్యూ సిపిఐ కాలనీ, చంద్ర ప్రియ నగర్, బి సికాలనీ అంబేద్కర్ నగర్ లోని మునిసిపాలిటీ స్థలాలు అక్రమణలకు గురైయ్యాయి. వాటిలో అక్రమంగా ఇళ్లు నిర్మాణాలు చేపట్టి విక్రయాలు జరపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆధికారుల నిర్లక్ష్యంతో విలువైన స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు, కబ్జా చేస్తున్నారు. రిజర్వు స్థలాలు అక్రమించి యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు. ఇంతా జరుగుతున్న ఆధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కబ్జాలకు పాల్పాడుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.దీన్ని అసరగా తీసుకొని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.



### శ్రీవారి బ్రహ్మోత్సవాలకు
# అంకురార్పణ

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకురార్పణ ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రావి చెట్టు కింద ఉండే పుట్టమన్ను తీసుకొని నవధాన్యాలతో మంత్రొచ్చారణల చేస్తూ అష్టదిక్పా లకుల ద్వారా దేవతలను శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచార్యులు యాగం నిర్వహించి స్వామివారికి నవ ధాన్యాలు సమర్పించారు. ఉభయదారులుగా బెంగళూరుకు చెందిన నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ అధి కారులు పాల్గొన్నారు.



### వైభవం.. చంద్రమౌళీశ్వరుడి
# బ్రహ్మ రథోత్సవం

**పోటెత్తిన భక్తజనం... విద్యుత్ దీపాలంకరణలో నూతన శోభను సంతరించుకున్న గవి మఠ ప్రాంగణం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహారథోత్సవం భక్తజన సందోహం నడుమ వైభవంగా, నేత్రానంద భరితంగా సాగింది. ఆదివారం దశమి ఆరవ రోజు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అర్చకులు విరూపాక్షయ్య ఉదయాన్నే గవి మఠంలో వెలసిన లింగ రూపంలో ఉన్న సిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి సాయంత్రం గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం

మిగతా 4లో

04

# ఆసామికి అప్పనంగా..

- మూడంతస్తుల మేడ ఉన్న కోటీశ్వరుడికి
- రెండు ప్రభుత్వ గృహాలు కేటాయింపు..
- మాజీ ఉపసర్పంచ్ ఓబులపతికి రెవెన్యూ, హౌసింగ్ అధికారులు దాసోహం..

నిలువ నీడ కోసం పేదలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు జీవితకాలం కష్టపడినా గగనం అవుతుంటే.. మూడంతస్తుల మేడ ఉన్న కోటీశ్వరుడికి రెండు ప్రభుత్వ గృహాలు కట్టబెట్టిన అనంతపురం హౌసింగ్ అధికారులు తమ స్వామి భక్తిని చాటుకున్నారు. అసలు విషయానికొస్తే...



తపోవనంలో మాజీ ఉపసర్పంచ్ ఓబుల పతికి ఉన్న మూడంతస్తుల మేడ..

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

### జనసేన ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్




ఉరవకొండ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ జన సైనికులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, జన సైనికులతో కలిసి గౌతమ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మార్చి 14వ తేదీ పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ ఆవిర్భావ ప్రచార పత్రికలు ఆవిష్కరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా జనసైనికులు పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, బెలుగుప్ప పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సుధీర్, జనసైనికులు రమేష్, మణికుమార్, సాయి, ధనుంజయ, నీలకంఠ, బోగేష్, వంశీ, రఘు, సోము తదితరులు పాల్గొన్నారు.

## 12న 'యువత పోరు' విజయవంతం చేద్దాం..

### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్‌గౌడ్

### కూటమి ప్రభుత్వంలో.. దగాపడ్డ విద్యార్థులు, నిరుద్యోగులు

### మద్దతు తెలిపిన ఐక్య విద్యార్థి యువజన, కుల సంఘాలు

### స్వచ్ఛందంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తరలిరావాలని పిలుపు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు ఈనెల 12న (బుధవారం) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'కు సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్‌గౌడ్ తెలిపారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్ లో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి రమేష్ గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి ఫృథ్వీ, పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, జీవీఎస్ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, గిరిజన విద్యార్థి నాయకులు లక్ష్మీపతి నాయక్, ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప, ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షులు బిల్లే జగదీష్, ఎస్వీఎస్ఎఫ్ బీసీ చక్రధర్ యాదవ్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, బీసీ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, జీపీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే ఆనందర్, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కైలాష్, వివిధ కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రూ.3900 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్, వసతి దీవెన, నిరుద్యోగ భృతి, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 12వ తేదీన ఉదయం 10గంటలకు అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. సమావేశంలో వైసీపీ నాయకులు బెస్త వెంకటేష్, చంద్ర, నరసింహులు, నాగేంద్ర, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లబ్బె రాఘవ, హేమకిరణ్, దూదూ, వంశీ, మోహన్, గణేష్, మారుతి, బాలాజీ, వినీత్, రోహిత్ కుమార్, చిన్న, హరీష్, మణికంఠ, వైసీపీ నాయకులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అర్బన్ బ్యాంకు 109వ మహాజన సభ..

### 2025-2026 సంవత్సర వార్షిక బడ్జెట్

### మహిళల ఆర్థిక పురోగాభివృద్ధి మా ధ్యేయం

### ప్రతి మహిళకు బంగారు కొనుగోలు పై రుణం..

### చైర్మన్ డాక్టర్ జె. ఎల్. మురళీధర్





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవరాయ భవన్ లో అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 109వ మహాజన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు చైర్మన్ డాక్టర్ జె.యల్.మురళీధర్ హాజరై మాట్లాడారు. అర్బన్ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం 2024-2025 ఎంతో ఆర్థిక పరంగా అభివృద్ధి సాధించిందని బ్యాంక్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది అహర్నిశలు శ్రమించి బ్యాంక్ ఆర్థిక అభివృద్ధి కోసం పాటుపడ్డారని బ్యాంక్ ఎన్పీఏ 0.18 శాతం తగ్గించడానికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని, అలాగే ఆర్థిక భరోసాని ప్రజల్లో కల్పించడానికి జిల్లాలో ఏ బ్యాంకు ఇవ్వని విధంగా డిపాజిట్ లపై అత్యధిక వడ్డీ శాతాన్ని మా బ్యాంక్ ఖాతాదారులకు డిపాజిట్ దారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలకు, బంగారు పై రుణాలు, చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు విద్యకు సంబంధించిన లోన్ లకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సత్వరమే లోన్ సదుపాయం కల్పిస్తున్నామని మరీ ముఖ్యంగా ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఒక కొత్త పథకాన్ని ప్రవేశపడుతు న్నామని ప్రతి మహిళ బంగారును తన ఇంటికి చేరాలనే సదుద్దేశంతో సరళతనమైన మహాలక్ష్మి పథకం ద్వారా కేవలం 25 శాతం చెల్లిస్తే వారికి నచ్చిన బంగారు షాపుల నందు బంగారు ఆభరణాలు కొనడానికి లోన్ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని మహిళా మణులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాం కు నిరంతరం వ్యాపారాలు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా అర్బన్ బ్యాంక్ ముందుంటుందని తెలిపారు. తదనంతరం బ్యాంకు సీఈవో ఎం.విజ యభాస్కర్ 2024 25 బ్యాంక్ వార్షిక బడ్జెట్ను ప్రవేశ పెట్టారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు జె వెంకటాద్రి, గోల్డ్ బాషా, సుంకర రమేష్,బి రమణయ్య, పి కృష్ణకుమార్, జె.రామాంజనేయులు, మాగి శెట్టి చంద్రశేఖర్, రొల్ల భాస్కర్, చింత భాస్కర్, సుబ్రహ్మణ్యం, పుల్లప్ప, బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది,వందలాది మంది డిపాజిట్ దారులు,పెద్ద ఎత్తున ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఆక్రమిస్తాం...అమ్మేస్తాం!

▸▸ మొదటి పేజీ తరువాయి

**కాలువలు కబ్జా :** విలువైన మునిసిపల్ స్థలాలు పరిరక్షించాల్సిన కొందరు అధికారులే అక్రమణలకు పాల్పడుతున్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. మునిసిపాలిటీ లో పనిచేస్తున్న కొందరు సిబ్బంది నకిలీ పత్రాలతో స్థలాలు అక్రమించుకుంటున్నారు. మురికి కాలువలను కబ్జా చేసి వాటిపై ఎకంగా ఇళు నిర్మాణం చేస్తున్నారు. మరోక వైసిపి నాయకుడు తురకపల్లి రోడ్డు నందు లక్షలు విలువైన స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు తో స్థలాన్ని స్వాహ చేశారు. టౌన్ ప్లానింగ్ ప్రణాలిక విబాగం లో కొందరు సహకారం తోనే మునిసిపాలిటీ స్థలాలు కనుమరుగైపోతున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తేలుస్తోంది.

**రక్షణ చర్యలు శూన్యం :** మునిసిపాలిటీ రిజర్వు స్థలల్లో రక్షణ బోర్డులు ఎర్పాటు చేయాలి. స్థలం సరిహద్దుల్లో మునిసిపాలిటీ పేరుతో సిమెంట్ దిమ్మేలు ఉండాలి. అంతేకాకుండా చూట్టు రక్షణ కంచే తప్పనిసరి గా ఉండాలి. నిబంధనలు ప్రకారం మునిసిపాలిటీ రిజర్వు స్థలాలు లీజుకు ఇవ్వడానికి వీల్లేదు. ఈ నిబంధనలు పాటించడం లేదని తెలుస్తోంది. విలువైన రిజర్వు స్థలాలను గాలికొదిలేశారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడ ఎర్పాటు చేయాలేదు. కొన్ని రిజర్వు స్థలాల్లో పిచ్చి మొక్కలు పేరిగిపోయాయి.

**మునిసిపల్ కమీషనర్ బేఖాతర్ :** మునిసిపాలిటీ లో అక్రమ నిర్మాణాలు రిజర్వు స్థలాలకు కంచ వేయాలని టౌన్ ప్లానింగ్ ఆధికారులను అదేశించిన కమీషనర్ అదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. గత మూడు రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య కధనం కు స్పందించి కమీషనర్ జబ్బార్ మీయా, టౌన్ ప్లానింగ్ ప్రణాళిక విభాగం ఆధికారులతో రిజర్వు స్థలాలను పరిశీలించి వాటికి చూట్టు కంచు ఏర్పాటు చేయాలని అదేశించారు. వాటితో అక్రమ నిర్మాణాదారులకు నోటీసులు పంపించి చర్యలు తీసుకోవాలని అదేశించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యరు తీసుకున్నట్లు దాఖలాలు లేవు. కమీషనర్ అదేశించిన చర్యలు తీసుకోకపోడం గమనార్హం.



రక్షణ బోర్డు లేక అన్యాక్రాంతం అవుతున్న రిజర్వు స్థలం



## మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహా రథానికి గజమాలలు సమర్పణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మహా రథానికి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారీ గజమాలలు సమర్పించారు. గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పాలకవర్గం గౌరవ సభ్యులు, సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఆదివారం భారీ ఊరేగింపుతో గవి మఠం సంస్థానానికి వెళ్లారు. రహదారి పొడుగునా బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో, గవి గజలక్ష్మి ( ఏనుగు ) వెంట రాగా ప్రదర్శనలో సందడి నెలకొంది. గవి మఠానికి చేరిన పంచాయతీ కార్యదర్శి పంచాయితీ పాలకవర్గంతో కలిసి పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆశీర్వచనం తీసుకున్నారు. గ్రామపంచాయతీ తరుపున సమర్పించిన భారీ గజమానులను బ్రహ్మ రథానికి నాలుగు వైపులా గవి మఠం సిబ్బంది అలంకరించారు. రథోత్సవం సందర్భంగా రథానికి ప్రతి ఏడాది గజమాలలు సమర్పించుట ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మీనుగ రామాంజనేయులు, వేల్పుల వాసు, చేజాల ప్రభాకర్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్లా హుస్సేన్, నరసింహులు, వన్నూరు సాబ్, మేస్త్రీలు జైనుసాబ్, లేపాక్షి, పెద్ద రామాంజనేయులు, మహేష్, చిన్న రామాంజనేయులు, పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.



## కనేకల్లులో పుంజుకుంటున్న బిజెపి

### జిల్లా అధ్యక్షులు రాజేష్ కు ఘన స్వాగతం

### బిజెపిలో చేరిన 40మంది మాల్యం గ్రామవాసులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొన కొండ్ల రాజేష్ కు ఘన స్వాగతం పలుకుతూ కనేకల్ టౌన్ శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణమండపం నందు భారతీయ జనతా పార్టీలోకి కనేకల్ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మాల్యం గ్రామ నివాసి అయిన కరణం నరేంద్ర రావు స్వామి మరియు వారి బందు మిత్రులు అనుచరులు మల్యం గ్రామం నందు దాదాపు 40మంది భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ప్రధాన కార్యదర్శి కే క్రాంతి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కనేకల్ టౌన్ నందు పదిమంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ని కణేకల్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి చిక్కనేశ్వర స్వామి కళ్యాణ మండపం వరుకు డబ్బు డోలు డ్రమ్స్ మధ్య భారీ ర్యాలీ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు సమక్షంలో 40మంది బిజెపి పార్టీలో చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్ బీజేపీ కండువాగప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ నాయకులు కె చిరంజీవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర దేవి, అసెంబ్లీ కన్వీనర్ కే హీరోజీ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అరుణమ్మ, జిల్లా మోర్చా దగ్గుబాటి సౌభాగ్య జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ, తిమ్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, శ్రీ చిక్కన్న, గోపాల్ రావు సీనియర్ నాయకులు మీసాల రవికుమార్, హురలి నాగభూషణ, అంబోజి రావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఏ తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12న అనంతపురంలో వైసిపి ఫీజుపోరు బాటకు తరలిరండి

## రైతులకు నష్టం జరిగే హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను ఆపండి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కె వెంకటేశులు తనయుడు మోహిత్ కేశఖండనకు హాజరై, వైసిపి నాయకులు, కార్యకర్తలు తో కలిసి వెంకటేశులు ఇంటిదగ్గర విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై ఫీజు పోరుబాట నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వైయస్సార్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భృతి ఇస్తామన్నారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో కోత కోయడం జరిగిందని నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్లో ప్రస్తావనే చేయలేదన్నారు. సంపద సృష్టిస్తా ఉద్యోగాలు సృష్టిస్తామని చెబుతున్నారు తప్ప నిరుద్యోగులకు చేసింది ఏమి లేదన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చిత్తశుద్ధితో అమలు చేశాడని, చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో తల్లికి వందం కింద ఇంటిలో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే వారందరికీ డబ్బులు ఇస్తామన్నరని, ఈ బడ్జెట్ లో 12 వేల కోట్లు రూపాయలు పైగా అవసరం ఉంటే దాదాపు 8 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలకు, చేతులకు, బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు ఏమాత్రం సంబంధం ఉండదన్నారు. ఈ సమస్యల మీద పోరుబాట నిర్వహిస్తున్నామన్నారు. అదేరోజు వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతపురంలో



కార్యక్రమం నిర్వహించబడునన్నారు అలాగే హంద్రీనీవా అనేది అనంతపురం జిల్లాకు ఆశాజ్యోతి లాంటిదని, అనంతపురం జిల్లా కోసమే హంద్రీనీవా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు సరవేగంగా జరిగాయని, ఫేస్ 1 పనులు 90 శాతం, పేస్ 2 పనులు 60 శాతం వరకు పనులు జరిగాయన్నారు, ఈరోజు భూగర్భ జలాలు పెరగడం వల్ల జిల్లాలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంకు నీరు తీసుకుపోవడానికి హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేయించి నీరు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నాడని కానీ కాలువ లైనింగ్ పనులకు కాంక్రీట్ చేయిస్తే, భూమిలోకి జలాలు ఇంకిపోవన్నారు. రైతులకు భూగర్భ జలాలు లేకపోతే పంటలకు తీవ్ర ఇబ్బంది పడతారని కావున పార్టీలకతీతంగా హంద్రీనీవా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతులు తో కలిసి కాలువ లైనింగ్ టెండర్లు రద్దు చేయాలని, పనులు ఆపాలని కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న సర్పంచులు పెద్దన్న, రుద్రానంద వైసిపి నాయకులు శివలింగప్ప, వి తిమ్మప్ప, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మధుసుదన్ రెడ్డి, మోహన్, వి వెంకటేశులు, చందు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో శ్రీ శివాలయం నందు వైఎస్ఆర్సిపి నాయకులు జయన్న కుమారుడు తిప్పేస్వామి, రేణుక వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి వెంట వీరన్న, ఎంపీటీసీ ప్రసాద్, సర్పంచ్ రుద్రానంద, వైసిపి నాయకులు శివలింగప్ప, లక్ష్మీనారాయణ, హరి, సునీల్, రవి, రాము, రామాంజనేయులు, దుద్దేకుంట మురళి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ శివరామి రెడ్డి తనయుడు భీమిరెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో శ్రీ శివాలయం నందు వైఎస్ఆర్సిపి నాయకులు జయన్న కుమారుడు తిప్పేస్వామి, రేణుక వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు భీమిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వై భీమి రెడ్డి వెంట దుద్దే కుంట సూరి, మురళి, గంగవరం సునీల్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# యాదవులకు ఎమ్మెల్సీ సీటు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేసిన అనిల్ కుమార్ యాదవ్

**శింగనమల,మేజర్ న్యూస్ :**తెలుగుదేశం పార్టీ లో యాదవ కులస్తులకు



పెద్దపీట వేయడం సంతోషకరమని శింగనమల మండలం పెద్దమట్లగొంధి గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకుడు కాయల అనీల్ కుమార్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీద రవిచంద్ర యాదవ్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించి యాదవులకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ మరియు కూటమి ప్రభుత్వంనకు ప్రత్యేక కృతజతలని తెలియజేశారు.అదే విధంగా అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా వెంకట శివుడు యాదవ్ , టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ పదవులలో కొనసాగు తున్నారని అన్నారు.టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. మరీ ముఖ్యంగా యాదవులకు టిడిపి పార్టీ పెద్దపీట వేయడం గొప్ప వరమని శింగనమల తెలుగుదేశం పార్టీ నాయకులు కాయల అనీల్ కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

# మినుకు మినుకు మంటున్న లైట్లు..

## - మరమ్మతు చేయాలని కోరుతున్న మండల వాసులు



**తలుపుల, మేజర్ న్యూస్ :**తలుపుల మేజర్ పంచాయతీ పరిధిలో ఓబిఆర్ ప్రధాన రహదారిలో వీధిలైటు మినుకు మినుకు మినుకు..మంటూ వెలుగుతున్నాయి. దీంతో రహదారి గుండా రెడ్డివారిపల్లి, ఉబ్బరం వాండ్లపల్లి కాలినడకన వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ చెత్తా చెదారం గుంపులు గుంపులుగా చెట్లు ఉండడంతో విష పురుగులు తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు చేయాలని పంచాయతీ పాలకులకు విన్నవించిన పట్టించుకోలేదన్న ఆరోపణలు నెలకొన్నాయి. సంబంధిత అధికారులు మినుకు మినుకు మంటున్న లైట్ బాగు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సోమలాపురం నుంచి కర్ణాటకకు మట్టి దొంగలు







## స్థానికంగా ఉండే ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో దందా

### గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రి ఓ క్వారీ నుంచి అక్రమంగా టిప్పర్ల ద్వారా కర్ణాటకలోని తిమ్మలాపూర్ కు రహదారుల మరమ్మతులకు తరలింపు

### ఒక్కో టిప్పర్ ట్రిప్పు రూ. 15000 నుంచి 20,000 వరకు తరలిస్తూ కూటమి ప్రజాప్రతినిధి ప్రోద్బలంతో అక్రమార్కుల దందా

**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలో ఇసుక, మట్టి యదేచ్ఛగా కర్ణాటకకు తరలిస్తూ కూటమి నాయకులు లక్షల్లో అర్జిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని సోమలాపురం లో ని ఓ క్వారీ నుంచి అక్రమంగా మట్టిని టిప్పర్ల ద్వారా కర్ణాటకలోనే తిమలాపూర్ కు తరలించి స్థానికంగా ఉండే ఓ ప్రజాప్రతినిది దందా కు తెర లేపాడు. గత వారం రోజుల నుంచి రాత్రిపూట టిప్పర్ల ద్వారా తిమ్మాలాపురం( కర్ణాటక )రహదారుల మరమ్మతులకు ఓ కాంట్రాక్ట్ ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా గ్రామం కూత వేట దూరంలో ఉండే రైల్వే స్టేషన్ సమీపంలో ఉండే క్వారీ లో నుంచి గ్రావెల్ ను తరలిస్తూ ఆ ప్రజా ప్రతినిధి దందా కొనసాగిస్తున్నాడు. ఏమి తెలియకుండా ఉన్నట్లుగా చందంగా ఆయన దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అలా సాగిపోతుంది. ప్రధానమైనటువంటి కాంట్రాక్టు దారులు ఒక్కొక్క టిప్పర్ ద్వారా రూ. 15000 నుంచి 20 వేల వరకు విక్రయిస్తున్నారు. ఈ విక్రయంలో ఒక్కో టిప్పర్ కు అధికార పార్టీ కు చెందిన ఆ ప్రజాప్రతినిధికి కమిషన్లు దండుకుంటున్నాడు. ఇదే మన అడిగితే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నా ఇష్టం నా పార్టీ నన్ను ఎవరు అడుగుతారు అంటూ అధికారులపై దురుసు ప్రవర్తనకు దిగుతున్నాడు. ఈ రకమైన ప్రజాప్రతినిధిపై స్థానికల్లో భయంధారణకు గురి అవుతున్నారు. ఈ దందాకు గ్రామంలో ఉండే మరో పార్టీకి చెందిన ఇద్దరిని ముగ్గురును ఆయన కనుసన్నాల్లో పెట్టుకుని ఈ దందాకు రాతగీతం పాడుతున్నాడు. ఈ దందాపై సమగ్రమైనటువంటి విషయాలు సూర్య వెల్లడిస్తున్నప్పుడు



అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రము ఉండడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. అధికార పార్టీ మదంతో ప్రజా ప్రతినిధి ఉండే నైతిక ధైర్యం పట్ల అడ్డు అదుపు లేకుండా పోతుందని విమర్శలు వెళ్లే వెతుకుతున్నాయి. ఈ మట్టి దందాకు తెరలేపిన ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకుంటారా లేదని వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఇంత జరుగుతున్నా అటువైపు రెవిన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా కర్ణాటక కు తరలిస్తున్న గ్రావెల్లోను అదుపు చేస్తుంటారా లేదనేది వేచిచూడాల్సిన దుస్థితి ఉంటుంది. రోజుకు 100 నుంచి 150 ట్రిప్పుల ద్వారా సోమలాపురం అనుకునే ఉన్నా కూతవేటు దూరంలో ఉన్న తిమలాపురం కు తరలించి లక్షల్లో ఆదాయం అర్జిస్తున్నారు. అనేకమార్లు పలువురు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని విమర్శలు వెళ్లి వెతుకుతున్నాయి. ఈ దందాపై ఆ ప్రజాప్రతినిధిపై కేసు నమోదు చేస్తారా లేదనే విషయం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఈ ప్రజాప్రతినిధికి గ్రామంలో ఉండే మరో పార్టీ నాయకులు కొందరు తొత్తుగా వ్యవహరించి, కమిషన్లు రూపంలో వాళ్లను ముందుకు నెట్టి ఈ ప్రజాప్రతినిధి మాత్రం ఏమి తెలియకుండా ఉన్నట్లుగా చందంగా వ్యవహరిస్తున్నాడు. శుక్రవారం నుంచి యదేచ్ఛగా అర్ధరాత్రి వేళల్లో మట్టి తరలిస్తూ అక్రమార్జనకు తెర లేపుకున్నాడు. పలువురు ఇదేం అడిగితే నాకు సంబంధం లేదు అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల రోజుల క్రితమే అధికార పార్టీలో ఉండే పలువురు అడ్డుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులు కాకుండా , ఆ ప్రజా ప్రతినిధికి మరో పార్టీ ఇద్దరు నాయకులతో మాట్లాడుకుని మట్టిని తరలించడానికి రూ. రెండు లక్షలు కమిషన్లు దండుకున్నట్లు మధ్యవర్తి వివరించారు. ఆ రెండు లక్షల రూపాయలు కూడా కర్ణాటకలోనే కాంట్రాక్టర్కు అతనిచ్చిన పారిదోషకుమంటూ వివరించారు. ఈ దందా అంతా అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఎంతవరకు నడుపుతాడో రాత్రి వేళల్లో అర్ధరాత్రి వేళల్లో ఆయన చేస్తున్న అరాచకం అంతా ఇంత కాదంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజా ప్రతినిధి అధికార దాహంతో ఊబికి పోతుండడంతో అర్థం కాక తిక మక పడుతున్నారు. ఈ దందా కు అధికారులు వత్తాసు పలుకుతున్నారా,? లేక అనే కోణంలో అధికారులు ఆ ప్రజాప్రతినిధిని విచారించాల ంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇంకా ఎంత మట్టిని తరలిస్తాడు వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే అంచనా వ్యయం ప్రకారం రూ. లక్షల లో మేర కాంట్రాక్టు పనులకు ఓ క్వారీ యజమాని అండతో తరలించడం మండలంలో చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా ఈ అధికార పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధికి అడ్డుకట్టు వేయకపోతే అంతళం ఎక్కడం ఖాయం అంటున్న గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# ఆసామికి అప్పనంగా...

**నారాయణపురం తోపాటు ఇందిరమ్మ కాలనీల్లో ఈ మాజీ ఉపసర్పంచ్ పుట్టించిన ఇంటి దొంగ పట్టాలు... విక్రయించిన వ్యవహారాలు... కోర్టు లో పెండింగ్ ఉన్నప్ప టికీ.. సాగిస్తున్న నిర్మాణాలు.. ఆ మాటకొస్తే ఈయన జరిపిన భూ దందా పై బాధితుల ఆవేదనలతో సంపూర్ణ ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**



FINAL DPR 4GP'S LIST

F-M ABS | CASTE ABS | Sheet5 | 288 LIST | Sheet3

| | B | C | D | E | F | G | H |
|---|---|---|---|---|---|---|---|
| 24 | AP035020225165662699 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Jaawajee Munemma | Jaavaji Obaiah | FEMAL |
| 25 | AP035020225167406837 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Ummadisetty Bhargavi | Ummadi Setty Ganesh Sai Ram | FEMAL |
| 26 | AP035020225176601912 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Yenumala Rama Devi | YENUMALA CHANDRAMOHAN | FEMAL |
| 27 | AP035020225182804334 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Ummadi Setti Sailaja | Ummadisetty Nagarjuna | FEMAL |
| 28 | AP035020125081034866 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Ummadisetty Obulapathi | SAKE NARAYANA | Male |
| 29 | AP035020125117968405 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Marapa Reddy Mallikarjuna Reddy | K.VENKATA NAIDU | Male |
| 30 | AP035020125159961681 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Nalla Cherlopalli Narayana swami | swami | Male |
| 31 | AP035020125170464544 | Anantapur Urban-4gp's | A.NARAYANAPURAM | A NARAYANAPURAM | Konireddollu Tejaswara Reddy | ALAKUNTA CHINNA VENKATARAMUDU | Male |

**హౌసింగ్ శాఖ లబ్దిదారుల జాబితాలో సీరియల్ నంబర్ 25, 28 లో మాజీ ఉపసర్పంచ్ ఓబుల పతికి మంజూరు చేసిన చిత్రం**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : అనంతపురం తపోవనం మొదట్లోనే కోట్లు విలువచేసే స్థలంలో నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ ఓబుళపతి మూడు అంతస్తుల భవంతిని నిర్మించాడు. అయితే...!! అయినప్ప టికీ ఆశ చావని ఆ నాయకుడు తనకున్న పలుకుబడితో అందినంత దండుకునే కుటీల పన్నాగానికి తెరలేపాడు. అనుకున్నదే తడవుగా రెండు ప్రభుత్వ గృహాలు కాజేయాలని తలిచాడు. ఇంకేముంది అప్పటికే తన ప్రలోభాలకు కొందరు రెవెన్యూ అధికారులు లొంగిపోగా... హౌసింగ్ అధికారుల ను తనదైన శైలిలో తన దారికి తెచ్చు కున్నాడు. అంతే... దిన దిన అభివృద్ధి చెందుతున్న అనంతపురానికి కుత వేటు దూరంలోనే నారాయణ పురంలో రెండు ప్రభుత్వ గృహాలు మంజూరు చేయించుకున్నాడు. ఇంకేముంది లక్షలాది రూపాయల, ప్రభుత్వ రాయితీని కాజేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నాడు. మరి ఇందులో ఏముంది అనుకుంటే పొరపాటే.

## అప్పనంగా అప్పగించేస్తారా..?

వాస్తవానికి ప్రభుత్వం ఒక గృహం మంజూరు చేయాలంటే ఎన్నో నియమ నిబంధనలు ఉంటాయి. మరి ముఖ్యంగా వారు దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి. సొంత గృహం ఉండకూడదు. ఇంకా.. ఎన్నో మరెన్నో నిబంధనలు ఉంటాయి. అన్ని నిబంధనలకు లోబడి సంపూర్ణ అర్హతలు ఉన్న పేదవాడికి మాత్రం ఇల్లు మంజూరు చేయాలంటే తల ప్రాణం తోకకు వచ్చేవరకు తిప్పుకొనే అధికారులు నారాయణపురంలోని ఓ మాజీ ఉప సర్పంచ్ కు మాత్రం అప్పనంగా అప్పగించేస్తారా..? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పి తీరాల్సిందే.

# నిత్య సురభి సేవలకు నిర్మల మురళికి సన్మానం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళిని అభినందిస్తూ పలువురు ప్రముఖులు సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభా రతి అనంతపురం క్లబ్ వారి సౌజన్యంతో అనంతపురం క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా అర్బన్ బ్యాంక్ పై ఫ్లోర్లో సంస్కార భారతి, ఆంధ్రప్రదేశ్ కళ సాహిత్యాల, అఖిల భారత సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో నిర్మల మురళి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆమె సేవలను కొనియాడారు.





# బరితెగిస్తున్న ఇసుక బకాసురులు

**ఇసుక మాఫియాకు వరప్రదాయినిగా బీటీ ప్రాజెక్టు**

**మామూళ్ల మత్తులో అధికారులు**

**మమ్మల్ని ఎవరేమి చేయలేరంటూ బీరాలు పలుకుతున్న ఇసుక దొంగలు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలంలో మధ్యతరహా ప్రాజెక్టు అయిన బీటీ ప్రాజెక్టు రైతులకు వరప్రదాయినిగా పేర్కొంటున్న మాట వాస్తవమో కాదో కాని, ఇసుకాసురులకు మాత్రం వరప్రదాయినిగా మారిందనడంలో అతిశయోక్తి లేదు. బీటీ ప్రాజెక్టు కింద నున్న వేదావతి నది నుండి ఇసుకను ట్రాక్టర్లలో తరలించి తాళ్లకెర, కేపీ కుంట, కొనాపురం, బీటీపీ గ్రామాల పరిసర ప్రాంతాల్లోని కంపచెట్లు, తోటల్లో డంపింగ్ చేస్తున్నారు. ట్రిప్పర్లలో తరలించే వారు రాత్రిపూట సరిహద్దులు దాటిస్తుంటే మరికొంతమంది ట్రాక్టర్ల ద్వారా ఏపీ సరిహద్దున ఉన్న కర్నాటక ప్రాంతంలోని కోనసాగరం, ఊడేవు, మొలకాల్మూరు, రాయాపురం, గౌరసముద్రం, తిమ్మలాపురం, మలసముద్రం, హనుమంతపల్లి, కొండ్లపల్లి, బైడరెడ్డి హళ్లి, రెడ్డిపల్లి, బీజీ కెర వరకు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ గ్రామాలకు తరలిస్తే ఒక ట్రాక్టర్ ఇసుక రూ.3వేల నుండి దూరాన్ని బట్టి రూ.6 వేల వరకు ధర పలుకుతున్నట్లు తెలిసింది. ఇదే అదనుగా కొంతమంది తోట్లలో డంపింగ్ చేసుకుని, రాత్రి పగలు అనకుండా సొంతట్రాక్టర్లతో కర్నాటకలోని పల్లెలలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇసుక డంపింగ్ మరియు కర్నాటకకు ఇసుక అక్రమ రవాణాపై ఎవరైనా మాట్లాడితే మమ్మల్ని ఎవరేమి చేయలేరంటూ బీరాలు పలుకుతున్నారు. మేమేమి దొంగతనం చేయడం లేదు. అధికారులకు మామూళ్లు ఇచ్చి దర్జాగా తరలిస్తున్నాం. సంపాదించుకుంటున్నాం. ఈ విషయం స్థానిక అధికారుల నుండి డివిజన్, జిల్లా స్థాయి అధికారులకు కూడా తెలిసిందే. మాపై ఎవరు ఏమి చెప్పినా, ఇసుక డంపింగ్ లు చూపినా సీజ్ చేయలేరు అంటూ ధీమా గా జవాబిస్తున్నారంటే ఇసుక మాఫియా ఎంతగా రెచ్చిపోతున్నారో తెలుసుకోవచ్చు.

## క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం:

**వెంకటరమణ, రూరల్ సీఐ, రాయదుర్గం రూరల్ సర్కిల్-**



రాయదుర్గం రూరల్ పరిధిలో గుమ్మగట్ట, కణేకల్లు, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో ఎవరైనా నిర్మాణాలు చేసుకునే వారు ఉచితంగా ఇసుక తరలించుకునే వెసులుబాటు ఉంది. అంతేగాని ఇష్టారాజ్యం గా ఇసుక డంపింగ్ చేయడం, రాత్రి పూట కర్నాటకకు తరలించి సొమ్ము చేసుకుంటామంటే చూస్తూ ఊరుకోబోము. అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కర్నాటకకు ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేస్తాం.

## ఒకే వ్యక్తి కి చెందిన వ్యవసాయ తోటల్లో 4 డంపింగ్ లు :

గుమ్మగట్ట మండలం కోనాపురం గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి తనకు చెందిన 2 వ్యవసాయ తోటల్లో 4 ఇసుక డంపింగ్ లు ఏర్పాటు చేసుకున్నాడు. అంటే సహజ సంపద అయిన ఇసుక ఏ రీతిన విచ్చలవిడిగా కర్నాటకకు తరలిపోతుందో అవగతం అవుతోంది. పగటి పూట సొంత ట్రాక్టర్లుతో బీటీపీ వద్ద నున్న వేదవతి నుండి ఇసుక తరలించి తోటల్లో డంపింగ్ చేయడం, రాత్రికి రాత్రి కర్నాటక లోని గ్రామాలకు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నాడు. ట్రాక్టర్ కే ఇసుక లోడింగ్ యంత్రం (హిటాచి టైపులో) ఏర్పాటు చేసుకుని, దాంతో లోడింగ్ చేస్తూ రాత్రి 7 గంటల నుండి తెల్లవారే దాక తీరిక లేకుండా రెండు ట్రాక్టర్లతో కర్నాటకకు ఇసుక తరలిస్తున్నాడని గ్రామస్థులే ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా ఇసుకను కర్నాటకకు తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు గాని, పోలీసు అధికారులుగాని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా సమాచారం ఇస్తే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం డంపింగ్ ల వద్దకు వెళ్లి మామూళ్లు తీసుకుని, ఇక్కడ ఇసుక డంపింగ్ లేకుండా ఇసుకను తరలించేయ్ లేదంటే మీతో పాటు మేము ఇబ్బంది పడాల్సి వస్తుందంటూ ఉచిత సలహా ఇచ్చి వెనుదిరు గుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. తెలుగువారి సహజ సంపద కర్నాటకకు తరలిపోతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారే గాని, ఏనాడు ఇసుక తరలించే ట్రిప్పర్లు గాని, ఇసుక ట్రాక్టర్లు గాని సీజ్ చేసిన దాఖలాలు లేవంటున్నారు. లేదంటే నామ్కే వాస్తే తనిఖీలు చేయడం, స్టేషన్ బెయిల్ వచ్చే విధంగా చిన్న చిన్న కేసులు పెట్టి వదిలేస్తున్నారే గాని , క్రిమినల్ కేసులు బనాయించి ఇసుక డంపింగ్ లతో పాటు ట్రాక్టర్లను సీజ్ చేసిన ఘటనలు తక్కువే అంటున్నారు. ఇలాంటి ఇసుకాసురుల నుంచి కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, స్వయానా టీడీపీ నాయ కులే మాట్లాడడం శోచనీయంగా ఉంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడం వల్లనే ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాతో పాటు, విచ్చలవిడి డంపింగ్ లను నివారించాలని కోరుతున్నారు.

## ఇసుక నిల్వలు చేస్తే ఉపేక్షించబోము

**: శ్రీనివాసులు, తహసీల్దార్, గుమ్మగట్ట**



కోనాపురం గ్రామంలో కుమార్ రెడ్డి అనే వ్యక్తి తన వ్యవసాయ తోటల్లో ఇసుక డంపింగ్ చేసిన విషయం కొందరు నా దృష్టికి తెచ్చారు. ఆర్ఐతో పాటు మా రెవెన్యూ సిబ్బందిని పంపి, డంపింగ్ లు ఉంటే సీజ్ చేసి, అక్రమంగా ఇసుక నిల్వలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు బనాయించి, వాహనాలను సీజ్ చేస్తాం. ఎవరినీ వదిలే ప్రశక్తే లేదు. ఇసుకను అక్రమంగా ఎవరు నిల్వ చేసినా ఉపేక్షించేది లేదు. కర్నాటకకు తరలించినా దాడులు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం.

# వైభవం... చంద్రమౌళీశ్వరుడి బ్రహ్మ రథోత్సవం





▸▸ మొదటి పేజీ తరువాయి

సహాయ కమిషనర్, మేనేజర్ కె. రాణి, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథం వద్దకు చేర్చారు. తదనంతరం భూత శాంతి నిర్మూలనకు బలిహరణం పూజలు శాస్త్రోక్తంగా జరిపి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవమూర్తిని రథంపై కొలువు దీర్చారు. నిర్దేశిత సమయం సాయంత్రం 4.35 నిమిషములకు చంద్రమౌళీశ్వరా, శంభో శంకర, హరోం హర అన్న వేలాది మంది భక్తజన సందోహం నడుమ స్వామివారి మహారథోత్సవం గవి మఠం పురవీధుల వెంబడి శోభాయమానంగా జరిగింది. బ్రహ్మ రథాన్ని భక్తులు ఎదురు బసవన్న గుడి వరకు లాగి తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. వేలాదిమంది భక్తులు రథం పైకి అరటి పండ్లు విసరి తమ మొక్కులు తీర్చుకున్నారు. గవి మఠం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పాలకవర్గం సభ్యులు, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, బాణసంచా పేల్చుతూ, గవి మఠానికి చేరుకొని, పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆశీర్వాదం తీసుకొని, ఆనవాయితీగా మహారథానికి గజమాలలు సమర్పించారు. రథోత్సవంలో గవి గజలక్ష్మి (ఏనుగు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకుంది. గవి మఠం ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుగు లీనింది. రాత్రి భక్తి ప్రవచనములు, ధార్మిక ఆధ్యాత్మిక ప్రబోధన కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్దన్ నాయుడు తన సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మరథానికి నూతన వస్త్ర అలంకరణ దాతగా స్థానిక త్రివేణి ఫర్టిలైజర్ యజమాని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షకులు సాకే రమేష్ బాబు, అంగదాల కృష్ణయ్య, వన్నూరు స్వామి, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షులు నాగన్న గౌడ్, ప్రతినిధులు నిరంజన్ గౌడ్, ఆమిద్యాల యోగేష్ గౌడ్, మోపిడి చంద్రశేఖర్, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, ఆర్ఐ రామకృష్ణ, తెదేపా నాయకులు ఎన్ విజయభాస్కర్, దేవినేని పురుషోత్తం, కె.జె కుల్లాయప్ప, సుంకు రత్నమ్మ, ప్యారం కేశవానంద, మోపిడి గోవిందు, ఎర్రగుంట్ల వెంకటేశులు, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సుంకన్న, నిమ్మల ప్రసాద్, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, చీకుల గురికి బొజ్జప్ప, రుశేంద్ర, మహేంద్ర గౌడ్, పాల్తూర్ శంకర్, ఎంపీ మల్లికార్జున, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, గణేష్, కరిబసీ, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

# మహిళలకు సమాన హక్కులు అమలయ్యే వరకు పోరాటం

## – అనంతలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సమాజంలో మహిళలకు సమాన హక్కులు అమలు అయ్యే వరకు మహిళా లోకం ఐక్యమత్యంతో పోరాడుదామని ప్రముఖ సామాజిక వేత్త దేవి అన్నారు. విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పేర్కొన్నారు. అనంత మహిళా వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక లలిత కళాపరిషత్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత క్రిష్ణ కళామందిరం నుంచి లలితకళాపరిషత్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్, గైనకాలజిస్ట్ డాక్టర్ బాలాకుమారి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం లలిత కళాపరిషత్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంత మహిళ వేదిక సభ్యులు, ఎల్‌కెపి కార్యదర్శి పద్మజ, జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన అధ్యక్షతన డాక్టర్ హేమలత ఆహ్వానితులుగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, సామాజిక వేత్త దేవి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, కెనరాబ్యాంక్ రీజనల్ మేనేజర్ యాదయ్య, ప్రాంగణం అధికారి వనజా అక్కమ్మ, లక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత సందీప్‌కుమార్, రెడ్స్ భానుజా, ఇన్నర్‌వీల్ జయంతి, శ్రీవల్లి, స్టాఫ్ నర్స్ అసోసియేషన్ లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య వక్తగా హాజరైన సామాజికవేత్త దేవి మాట్లాడుతూ 78 స్వాతంత్ర్యంలోనూ మహిళలకు సమాన హక్కులు లేవన్నారు. సమాజంలో కుటుంబం నుంచి ఆడ, మగ వ్యత్యాసం ఉందని, ఆస్తి హక్కులో సమానత్వం కొరవడిందని అన్నారు. సమానత్వం కోసం పోరాడుతున్నది మగవారి మీద కాదని, మహిళలు సమానులు కాదని చెప్పే భావాలపై అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రెండు ఒక్కటే అని వాటి సాధన కోసం కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ తాను మహిళగా ఐఎఎస్ చదివి మీ ముందు అధికారిగా నిలవడానికి తల్లి తండ్రులు, గురువుల ప్రోత్సాహం, తన పట్టుదల, ఉన్నత ఆశయంతోనే సాధ్యమైందన్నారు. ఐదవ సారి సివిల్స్ పూర్తి చేశానని అందు కోసం ఎంతో కష్టపడి చదువుకున్నారనని చెప్పారు. కావున ప్రతి మహిళకు ఏదైనా సాధించే శక్తి ఉంటుందని, మనలోని శక్తి సామర్థ్యాలను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు బృందా, జెవివి నాయకులు లక్ష్మి, శశికళ, మాధవిలత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి, శ్రామిక మహిళా నాగమణి, ఐద్వా చంద్రిక, రామాంజినమ్మ, అశ్విని, యుటిఎఫ్ నాయకులు సరళ, మున్సిపల్ వర్కర్స్ లక్ష్మినరసమ్మ, ఆశా యూనియన్ లక్ష్మి, మధ్యాహ్న భోజనం పద్మావతి, 108 యూనియన్ అనిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంపూర్ణ సాధికారతకు ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి

## – జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహిళల సంపూర్ణ సాధికారత కోసం ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా పెన్షనర్స్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వి. నాగరేజేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. పెద్దన గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ నిర్మలమ్మ, సామాజిక సేవకురాలు ఏ.జి. ప్రమీలమ్మ హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనదని, ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో ధీటుగా పాల్గొంటూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించు కోవడం మనందరికి గర్వకారణమన్నారు. అయితే ఇప్పటికి అక్కడక్కడ ఆర్థిక, సామాజిక అసమానతలు, మహిళల పట్ల పలు రకాల వేధింపులు కొనసాగడం బాధాకరమన్నారు. అటు ప్రభుత్వాలు కానీ ఇటు సమాజం కూడా సంపూర్ణ మహిళా సాధికారతకు తగు ప్రోత్సాహమందించవలసిన అవసరమెంతైనా ఉందన్నారు. అనంతరం ప్రముఖ సామాజిక సేవకులు దేవి, అనంత అశ్రయ అనాధ శరణాలయం, లహరి, ప్రముఖ మానసిక కౌన్సెలింగ్ నిపుణులు, అయేషా, తలసేమియా వారియర్ లను కార్యక్రమం నిర్వాహకులు సావిత్రి దేవి, కె. ఆదిలక్ష్మి, శీలా జయరామప్ప, ప్రభాకర్, అనంతయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, వారి సహచర సభ్యులు, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ గౌ. సలహాదారు గోవింద రాజులు,, ఉపాధ్యక్షులు దేనియల్ ప్రభాకర్, చంద్రశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు వరదరాజులు, జయరాం, ఈ సి మెంబెర్స్.. ఇ.నారాయణ స్వామి, సూర్యనారాయణ, మోహన్ రావు, నాగరాజు, నారాయణ స్వామి, సత్యనారాయణ, సభ్యులు గోపాల్, రఘునాథ్, సుబ్బరాజు, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..

## – ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక పూజలు



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసి పల్లి పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామస్తులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగంపల్లి సమీపంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని వివాహానికి హాజరయ్యారు.

# హెల్త్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హెల్త్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో నేతలు పిలుపు ఇచ్చారు. ఆదివారం స్థానిక ఎన్‌జీఓ హోంలో సమావేశాన్ని నిర్వహించారు. 2003 బ్యాచ్ హెల్త్ అసిస్టెంట్స్ ను రెగ్యులర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించినటువంటి ఏపీ ఎన్జీవో నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపూర్ జిల్లాలో సంఘం తీర్మానం చేశారు. ఏపీ ఎన్జీవో భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న మాట్లాడుతూ భవిష్యత్తులో హెల్త్ అసిస్టెంట్లు వారికి ఏ విధమైన సాయమైనా చేయడానికి మేము మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు అదేవిధంగా ఏపీ ఎన్జీవో ఉండే ఏపీఎన్జీవో నాయకత్వానికి తమ సమస్యలను చెప్పి సంస్కరించేగా విధంగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్‌వి ప్రసాద్ బాబు రామ్మోహన్ రామ్మోహన్ కదా సాయి సూర్య నూతన ప్రసాద్ బాబు కిలారి రామకృష్ణ నాగేశ్వరరావు కుమార్ షాజహాన్ అంబరీష్ సునీల్ మురళీకృష్ణ హరికృష్ణ జానీ కరుణాకర్ రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కోట లక్ష్మీ వెంకటరమణ స్వామి ఉత్సవాలు

## – హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి., సతీమణి నందన రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెందిన కోటా లక్ష్మీ వెంకటరమణ స్వామి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గోపురాల కుంబాభిషేకం మరియు సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి సతీమణి నందన రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువాలు కప్పి, స్వామివారి ప్రతిమను అందచేసి సన్మానించారు. అనంతరం స్వామివారి పుష్కర గోపురాల కుంభాభిషేకం, సంప్రోక్షణ, నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారు పాల్గొన్నారు.. అనంతరం వారు అర్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి .తీర్థ ప్రసా దాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకార్యవర్గ అధ్యక్షులు గోపాలకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్రనాథ్ భట్టర్, కార్యవర్గ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేస్తున్న మంత్రి నారా లోకేష్

## – పుట్టపర్తి విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా అమృత పుణ్యక్షేత్రం శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు మంత్రి నారా లోకేష్ సోమవారం రోజున జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న విమానాశ్రయ అధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాటులను పరిశీలించారు. ఎటువంటి లోటుపాట్లు రాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి మంత్రి నారా లోకేష్ రోడ్డు మార్గాన్ని కదిరికి చేరుకుని అక్కడ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం కదిరి నుంచి కడప విమానాశ్రయానికి రోడ్డు మార్గాన చేరుకొని ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకోనున్నారు మంత్రిగా లోకేష్ తొలిసారి జిల్లాకు రానున్న నేపథ్యంలో అటు అధికార పార్టీ నాయకులు సైతం మంత్రిని కలిసేందుకు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.



# నాటు సారాపై అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లాలో ఆదివారం ఎక్సైజ్ అధికారులు నాటు సారా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నల్లమాడ , బుక్కపట్నం మండల పరిధిలోని రెడ్డి కుంట తండా,నీరాలవంక తండా మదిరే బైలు తాండ గ్రామాలలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ గోవింద నాయక్, ,పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మనోహర్ రాజు పాల్గొని ప్రసంగించారు. మూడు గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేకమైన కార్యక్రమాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రోహిబిషన్ , ఎక్సైజ్ అధికారులు నాటు సారా వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాలు ,నాటు సారాయి తయారీ చేయడం, రవాణా చేయడం అమ్మడం విధించబడే శిక్షల గురించి గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి,అటవీ అధికారులు, వీఆర్ఏ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సిమెంటు బస్తాలు వితరణ





గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలం లోని చిన్న మిట్ట వద్ద నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ చిన్నమిట్ట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా గర్భగుడికి ఎదురుగా నిర్మిస్తున్న టువంటి మిని మండపం నిర్మాణం కొరకు గాజుల వారి పల్లి సర్పంచ్ భూక్య శాంతమ్మ 50 బస్తాల సిమెంటు, వేపరాల ఎంపిటిసి సోమశేఖర్ రెడ్డి 40 బస్తాల సిమెంటు విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వల్ప కాలంలోనే గుడి నిర్మాణం పనులు దాతల సహకారంతో శరవేగంగా సాగుతున్నాయని, మరి కొంత మంది దాతలు ముందుకు వస్తే పూర్తిస్థాయి లో పనులు పూర్తి చేస్తామని అందుకు సహకరించాలని కోరారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుంది..

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**రామగిరి మేజర్ న్యూస్:** పేదల ఆరోగ్యం కోసం, ప్రజా సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన 16మందికి 14లక్షలు 96వేలు రూపాయలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వీరికి రామగిరి మండలం వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత చెక్కులు అందజేశారు. కష్ట సమయంలో వైద్యం కోసం శక్తికి మించి ఖర్చు చేసుకున్నామని.. తమ ఇబ్బందులు గుర్తించి సీఎం సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్నారని లబ్ధిదారులు అన్నారు. ఎమ్మెల్యే సునీతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పేవారని.. అయితే సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వలన సకాలంలో చాలా మందికి వైద్యం అందలేదన్నారు. ఈ ప్రభుత్వం రాగానే ఎన్టీఆర్ వైద్య సేవను విస్తృతం చేశామన్నారు. కొందరికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అందని పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి



చికిత్సలు పొందిన వారికి కూడా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా అడిగిన వెంటనే వైద్యానికి సాయం చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పార్టీలకతీతంగా అంది స్తున్నామని.. గతంలో లాగా పేదల ఆరోగ్యం విషయంలో కూడా పార్టీలు చూడటం లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, కుంటిమద్ది రఘు రాములు, చెన్నై కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నకేశవులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రహదారులకు మహర్దశ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రహదారులకు మహర్దశ సాధ్యం అని మండల తెలుగుదేశం నాయకులు అన్నారు. రాష్ట్ర చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో రూ.4.96 కోట్లతో గోరంట్ల మండలంలో రోడ్లకు మరమ్మత్తులను పూర్తి చేసిన వాటిని వారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ మండలంలోని పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన దారులు, ప్రజలు గత ప్రభుత్వ హయాంలో చాలా ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లు రూపు రేఖలు మారిపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కూటమి నాయకులు మండల కన్వీనర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సురేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ మైనార్టీ



కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, బాల కృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, జిల్లా కన్వీనర్ బిరే వేణుగోపాల్ రాయల్ , నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్ కుమార్, సోమశేఖర్, ఉమర్ ఖాన్, జగదీష్ నాయక్, రవి నాయక్, వెంకట రెడ్డి, జయరామ్, నరసింహులు, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును అందించడమే లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పేద ప్రజలకు ఉచితంగా కంటి వెలుగును అందించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును వారు నిర్వహించారు. అనంతరం జయసింహ, కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రోగులందరికీ కంటి డాక్టర్ సాక్షి వైద్య చికిత్సలను అందించడం జరిగింది అన్నారు. శిబిర దాతలుగా కీర్తిశేషులు లలితమ్మ, కీర్తిశేషులు వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు జీవి రాజగోపాల్ రెడ్డి కోడలు సుగుణమ్మ వారి కుటుంబ సభ్యులను ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా క్లబ్ తరపున కంటి డాక్టర్ సాక్షి ను కూడా సత్కరించారు. . ఈ శిబిరంలో 137 మంది కంటి వైద్య పరీక్షలను పరీక్షించగా 102 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య ,రమేష్, బండారు వెంకటచలం, శివయ్య , మనోహర్ గుప్తా, పెరుమాల్లదాస్, సత్రశాల ప్రసన్నకుమార్, రామకృష్ణ, బత్తలపల్లి శ్రీనివాస్, అంబిక తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ మూన్ కళాశాలలో నిపుణులైన అధ్యాపకులచే ఐఐటి కోచింగ్

**-కళాశాలల చైర్మన్ మంచి శివశంకర్**

**కదిరి, మేజర్ న్యూస్ :**కదిరి పట్టణ సమీపంలో ఉన్న బ్లూ మూన్ జూనియర్ కళాశాల నందు కదిరి ప్రాంత విద్యార్థుల కోసం రాజస్థాన్ లోని పల్సర్ కోటతో ఒప్పందం కుదుర్చు కోవడం జరిగిందని కళాశాలల చైర్మన్ మంచి శివశంకర్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కదిరి ప్రాంతంలోని విద్యార్థుల కోసం ఐఐటి, జేఈఈ మెయిన్, నీట్ తదితర కోచింగ్ లకు సంబంధించిన కళాశాలలో నిపుణులైన అధ్యాపకులచే బోధన చేయడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాలలో ఏసి తరగతులను నిర్వహిస్తున్నామని వివరించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐఐటి, జైఈఈ మెయిన్, నీట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని పూర్తి అకాడమిక్ ఇయర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాజస్థాన్కు చెందిన నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అదే ప్రాంత విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించాలన్న ఏకైక లక్ష్యంతో రాజస్థాన్ కోట వారితో ఈ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. అవకాశాన్ని అనంతపురం ఉమ్మడి జిల్లాతో పాటు



కదిరి ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బ్లూ మూన్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని చైర్మన్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల సైతం చైర్మన్ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్ పర్సన్ శ్రీదేవి, ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాల్గొన్న వారిలో ఉన్నారు.

# దౌర్జన్యంగా ఇల్లు కూల్చివేత

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ శ్రీనివాసులు ఇంటిని మాజీ కౌన్సిలర్ భర్త వీరన్న దౌర్జన్యంగా జేసీబీతో అర్ధరాత్రి కూల్చివేశారు. బాదితుడు శ్రీనివాసులు తెలిపిన



వివరాల మేరకు...తనకు కేతిరెడ్డికాలనీలో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇంటిని నిర్మించుకున్నాను. అయితే నా స్థలంలో ఎలా ఇల్లు కడతావంటూ మాజీ కౌన్సిలర్ భర్త వీరన్న పలుమార్లు గొడవకు వచ్చాడు. ఈ క్రమంలో 20 రోజుల క్రితం కూడా తన ఇంటికి దూరి బెదిరింపులకు దిగారన్నారు. పోలీసులకు కూడా పిర్యాదు చేశానన్నారు. అయినా శనివారం అర్ధరాత్రి తాను, కుటుంబసభ్యులు ఎవరు ఇంటిలో లేనిసమయంలో తన ఇంటిని జేసీబీతో కూల్చివేశారని తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసులు పిర్యాదు. మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# మహిళ అదృశ్యం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని రాంనగర్‌కు చెందిన సుకన్య అదృశ్య మైందని ఆమె భర్త క్రిష్ణారెడ్డి పిర్యాదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లింది. రాత్రిఅయిన ఇంటికి రాక పోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో గాలించిన ప్రయోజనం లేదు. దీంతో ఆదివారం ఉదయం క్రిష్ణారెడ్డి పోలీసులకు పిర్యాదుచేయడంతో ఆయన పిర్యాదు మేరకు అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమృత్ మహోత్సవ్.. కార్యక్రమంలో చేనేత ప్రతిభ

**రాష్ట్రపతికి చేనేత కళాకారుల ప్రతిభను తెలిపిన డిజైనర్ నాగరాజ్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత కళాకారుల డిజైనర్ జుజారు నాగరాజ్ చేనేత కళాకారుల యొక్క ప్రతిభను తెలియజేస్తూ పట్టు చీరలపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముమ్మ ముఖచిత్రంతో కూడిన పట్టు శాలువాను ధర్మవరం చేనేత



కళాకారుల తరపున బహుమతిగా వారికి అందజేశారు. తదుపరి రాష్ట్రపతి కు, గవర్నర్ అబ్దుల్ నజీర్ కు చేనేత కార్మికుల నైపుణ్యము, వారి ఆర్థిక స్థితిగతుల గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం ధర్మవరం చేనేత కార్మికులు తయారుచేసిన పట్టుచీరలు, పట్టు పావడాలను చూపుతూ తయారీ గూర్చి కూడా తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజైనర్ నాగరాజ్ తో పాటు చిప్పల మార్కండేయ పాల్గొన్నారు.

# మంచి మార్గాలను ఎన్నుకోండి - ఎస్సై

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో అల్లరి చిల్లరి పనులు చేస్తూ, ఆవారాగా తిరుగుతున్న యువత చెడు అలవాట్లకు బానిస లుకోకుండా మంచి మార్గాలను ఎన్నుకొని ఆదర్శవంతమైన జీవితా లను ఎంచుకోవాలని యువతకు



ఎస్సై రమేష్ బాబు అవగాహన కల్పించారు. పట్టణంలోని ఖాళీగా తిరుగుతున్న యువత అందర్నీ పిలిపించి డ్రగ్స్ వాడకాన్ని అలవాటు పడద్దండి అని అది మీ జీవితాన్ని, మీ కుటుంబాలను నాశనం చేస్తుంది. సొసైటీలో మీరు చీడపురుగులగా తయారవుతారు అని వివరించి, వాళ్ళకి కౌన్సిలింగ్ ఇచ్చి వాళ్ళకి అవగాహన కల్పించడం జరిగింది.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని తొగట వీధి లో కీర్తిశేషులు బండి మల్లేష్ 30 సంవత్సరాలు మునుపు శ్రీ సీతారామ ఆలయమును నిర్మించడం జరిగింది. వారి కుమారులైన డాక్టర్ బండి అచ్యుత ప్రసాద్ డాక్టర్ బండి ప్రదీప్ కుమార్ బండి సతీష్ సంకల్పంతో దేవాలయం నందు వినాయకుడు,



ఈశ్వ రుడు, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నిర్వహించడం జరిగింది. భక్తాదుల కోరిక మేరకు ఈ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. అంగరంగ వైభవంగా ఈ వేడుకలు నిర్వహించడంతో వందలాదిమంది భక్తాదులు హాజరై తమ స్వామీ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దాసరి వెంకటేశులు (చిట్టి), దత్త శివ, బుద్ధుటి ఆదినారాయణ, బండి ఆంజనేయులు, బండి నాగరాజు, డాక్టర్ బండి అమర్ తేజ, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వాహన సామర్థ్య పరీక్షలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో 342 జాతీయ రహదారి, నాగానంద స్వామి ఆశ్రమం పక్కన వాహన సామర్థ్య పరీక్షల కేంద్రాన్ని బుక్కపట్నంలో ఏర్పాటు చేస్తున్నారు వాహన సామర్థ్య పరీక్షల కేంద్రంలో ప్రైవేటు వాహనాలు , రవాన వాహనాలకు సంబంధించిన సామర్థ్య పరీక్షలు నిర్వహించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ గుత్తేదారులకు అప్పగించడం జరిగింది అందులో భాగంగా బుక్కపట్నంలో వాహన సామర్థ్య పరీక్షలు జరుగుతాయని బుక్కపట్నం అభివృద్ధిలో ఒక అడుగు వేసిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### – రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి పై రంగప్ప, తిప్పన్న అనే ఇరువురు వ్యక్తులు ఆఫీసుకు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఆస్తి మదింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తమ పరిధికి మించి సర్టిఫికెట్లు ఇవ్వ లేమని కార్యదర్శి వారికి తెలియజేయడంతో అది జీర్ణించుకోలేని వారు ఇరువురు పంచాయతీ కార్యదర్శిని నానా దుర్భాషలాడి భౌతిక దాడి చేయటానికి ప్రయత్నించడం జరిగింది. ఈ దాడిని పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ పేర్కొన్నారు. వారిని వెంటనే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షుడు డి.రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ దాడిని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర,ఉపాధ్యక్షులు, గోపి, కోశాధికారి జైపాల్ రెడ్డి గణేష్ రెడ్డి తదితరులు ఖండించారు. అధికారులు దాడి చేసిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కల్తీ కల్లు దుకాణాలపై మెరుపు దాడులు..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి కాలనీ నందు నిర్వహిస్తున్న కళ్ళు దుకాణం పై టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులు వారి బృందంతో కలిసి దాడులు నిర్వహించి తనిఖీ చేశారు తనిఖీలో కల్లు తయారీకి ఉపయోగిస్తున్న ఆరోగ్యానికి హాని కరమైన విషపూరితమైన డ్రగ్స్ ప్యాకెట్లను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఎస్,టి,ఎఫ్,సిఐ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ..తనిఖీల్లో భాగంగా డ్రగ్స్ ద్వారా కల్తీ కల్లును తయారుచేసి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కల్తీ కల్లు ముఠాను కొందరిని అదుపులోకి తీసుకొని వారు తయారుచేసి ప్లాస్టిక్ బాటిల్స్ ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కల్తీ కల్లు బాటిల్లను , డ్రగ్ ద్వారా తయారుచేసి నిలువ ఉంచిన కల్తీ కల్లు డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నామని తెలియపరచారు.

## నాగిరెడ్డిపల్లి వద్ద రైలు కిందపడి వ్యక్తి దుర్మరణం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం నాగిరెడ్డిపల్లి వద్ద రైలు కిందపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతుడు ఎవరన్న దానిపై ఆరా తీస్తు న్నారు. మృతదేహం నాలుగు భాగాలుగా పడిపోవడంతో మృతుడు ఎవరన్నది గుర్తించడం కష్టతరంగా మారింది. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడా లేక ప్రమా దవశాత్తు చనిపోయాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుని ఆచూ కీ తెలిస్తే హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## బైకును ఢీకొన్న కంటైనర్ - ఒకరు మృతి



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలంలో శాసనకోట 544ఈ నేషనల్ హైవే లో విషాద ఘటన చోటుచేసుకుంది. పావగడ తాలూకా విరుపసముద్రం గ్రామానికి చెందిన మాదిగ నరసింహమూర్తి (36) హిందూపురం నుంచి విరుపసముద్రం గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్ళుతుండగా మడకశిర నుంచి వస్తున్న కంటైనర్ ఒక్కసారిగా శాసనకోట బ్రిడ్జి దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మాదిగ నరసింహమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని, ప్రమాదానికి కారణమైన వారిపై 304ఏ కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

# యువత పోరును విజయవంతం చేద్దాం

### – వైసీపీ మండల కన్వీనర్ అశోక్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ :విద్యార్థులకు ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన పుట్టపర్తి లో యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సంజీవరెడ్డి మిషన్ నందు ఆదివారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి యువత పోరుకై చర్చించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం హయాంలో విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. పేదల ఉన్నత చదువులు అభ్యసించేందుకు భరోసా ఉండేది అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల పరిస్థితి ఆగమగోచముగా మారుతుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో రాజకీయ కోణంలో చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8 నెలలైనా విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు మానసిక వేదన చెందుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించేలా యువత పోరును విజయ వంతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా నియమితమైన మండల కన్వీనర్ అశోక్ రెడ్డిని వైకాపా నాయకులు సన్మానించారు. నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన నియోజకవర్గం సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ పార్టీ అభివృద్ధికి మండలం లో అందరిని కలుపుకొని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ విజయమ్మ, సీనియర్ నాయకులు భక్తవత్సల రెడ్డి, కొండ మల్లికార్జున, సర్పంచులు రామచంద్రారెడ్డి, చిన్నపరెడ్డి, నాగేంద్ర, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి బి ఎస్ నిజాం , రెడ్డి పీరా, ముస్తఫా, తాహిర్, దొరస్వామి, మోహన రమణారెడ్డి శ్రీనాథ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, యువ నాయకులు చంద్ర మోహన్, సూర్యనారాయణ, నరేంద్ర కుమార్, హరినాథ్ రెడ్డి సమరసింహారెడ్డి, వినోద్, ప్రకాష్, హరినాథ్, భయ్యా రెడ్డి లక్ష్మీపతి, నరసింహులు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి

### – మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించడంతోపాటు కల్యాణోత్సవానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు కదిరికి విచ్చే స్తున్న సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఘన స్వాగతం పలికేందుకు మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపిల నాయకులు కార్యక ర్తలు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేయాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సక్రమంగా అందని చౌక బియ్యం : సిపిఐ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో చౌక దుకాణాలకు సరిపడా స్థాయిలో ఎండిఎం ఆపరేటర్లను నియమించక పోవడం, స్టాక్ బఫర్ పేరిట బియ్యం కోటాలో కోతల విధించడం, సక్రమంగా నిత్యావసర సరుకులు సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. ప్రతినెల తమకు కేటాయించిన తేదీల్లో నిత్యావసర సరుకులను చౌకదుకాణం నిర్వాహకులు సరపర చేయాల్సి ఉందని, మండల పరిధిలో 54 మంది డీలర్లు ఉండగా కేవలం 16 మంది మాత్రమే ఎండీఎం ఆపరేటర్లు ఉన్నారన్నారు. ప్రతి చౌక దుకాణం లోనూ నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నాఎండిఎం ఆపరేటర్లు వేలిముద్ర వేయాల్సి ఉందని, వారు తక్కువగా ఉన్నందున ఒకరోజు ఒక్కో డీలర్ వద్ద వేలి ముద్రలు వేసి పంపిణీ చేపడుతున్నారని, తద్వారా వారు లేని సమయంలో నిత్యవసర సరుకుల పంపిణీ జరగడం లేదన్నారు. వీటితోపాటు గత వైకాపాలనలో దుకా ణాలు నిర్వహించిన డీలర్లు స్టాక్ బఫలు ఎక్కువగా ఉంచడం తో తోక దుకాణాల లోని గార్డుదారుల సంఖ్యకు సరిపడా బియ్యం అందని పరిస్థితి నెలకొంది అన్నారు. స్టాక్ పాయింట్ నుండి వచ్చే బియ్యం బస్తాలు తక్కువ తూకం తో వస్తున్నందున తప్పని పరిస్థితుల్లో డీలర్లు కార్డు దారులకి అందరికీ బియ్యం అందించలేని పరిస్థితి నెలకొంది అన్నారు. గత స్టాక్ బఫర్లు విస్మరించి ప్రస్తుత దుకాణాలలోని కాటుదారుల సంఖ్యకు అనుగుణంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని, అలాగే అదనపు ఆపరేటర్లు నిర్మించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎండిఎం ఆపరేటర్లు అందుబాటులో లేని సమయంలో కార్డుదారులు దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చౌక దుకాణాలకు వచ్చే సరుకులలో తక్కువ తూకాలు ఉండటం వలన లబ్ధిదారులకు సక్రమంగా అందించలేని పరిస్థితి నెలకొని ఉంది అన్నారు. వాటిని సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించి లబ్ధిదారులందరికీ సకాలంలో, సరియైన స్థాయిలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## మహాసభకు తరలిన బీఎస్పీ నాయకులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: విజయవాడలో వెన్యూ ఫంక్షన్ హాలులో నేడు(10వ తేదీన) జరుగబోవు బహుజనసమాజ్ పార్టీ మహాసదస్సుకు కార్యకర్తలతో కలిసి ఆదివారం తరలివెళ్లినట్లు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జి తెలిపారు. విజయవాడలో జరిగే బీఎస్పీ మహాసదస్సు, భారీగా ర్యాలీ లో పాల్గొనడానికి సుమారు 75 మంది బీఎస్పీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లినట్లు తెలిపారు.



## హిందువులారా నేడు ఆర్డిఓ ఆఫీస్‌కు తరలిరండి



హిందూపురం మేజర్ న్యూస్: ఇటీవల రాయచోటిలో హిందువులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆదేశాల మేరకు (నేడు) సోమవారం పెనుకొండ ఆర్డిఓ ఆఫీస్ వద్దకు ప్రతి హిందువు తరలివచ్చి వినతి పత్రం సమర్పించాలని రాష్ట్ర బిజెపి నాయకుడు, ఓ బి సి కన్వీనర్ వెంకటా చలపతి ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఇటీవల హిందువులపై ఎక్కడబడితే అక్కడ దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని వీటిని అరికట్టడానికి ప్రతి హిందువు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాయచోటి లో జరిగిన సంఘటనను ఖండిస్తూ పెనుగొండ ఆర్డిఓ కి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. రాయచోటి లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ జరుగు బోవు రోజుల్లో ఇలాంటి సంఘటన చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా ఉన్నతాధి కారులకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి హిందూ బాంధవుడు సోమవారం ఉదయం 10 గంటలకు పెనుగొండ ఆర్డిఓ ఆఫీస్ కు విచ్చేయాలని ఆయన కోరారు.

# కూటమి ప్రభుత్వ మోసాన్ని విద్యార్థులకు వివరించండి

**– 12న 'యువత పోరు' ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి – వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు**



**అనంతపురము రూరల్ మెజర్ న్యూస్:** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక పంపుదామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ యుజవన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 'యువత పోరు' సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న 'యువత పోరు' కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరికగా ఉండాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. మరీ ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.1.30 లక్షల అప్పుల భారాన్ని ప్రజలపై మోపి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి తొలి ఏడాది ఎగనామం పెట్టారని విమర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3200 చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదే రోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా జెడ్పీ కార్యాలయం వద్దే నిర్వహించనున్నట్లు చెప్పారు.

**కూటమి ప్రభుత్వ మెడలు వంచుదాం**

విద్యార్థి, యువత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మానసపుత్రిక అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వైఎస్ జగన్ 2019లో సీఎం అయ్యాక అప్పటి టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1790 కోట్ల బకాయిలను సైతం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపై పెట్టారని, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించాలని హితవు పలికారు. 9 నెలల కాలంలో ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని, కేవలం లోకేష్ మాత్రమే మంత్రి ఉద్యోగం తెచ్చుకున్నారని విమర్శించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ హామీల అమలు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి పెన్షనర్ల సంఘం సహకారం..

**– 50వేలు విలువ చేసే ఫోటో థెరపీ పరికరం అందజేత..**





తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణంలోని వంద పడకల ప్రభుత్వాసుపత్రికి పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సహకారం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టిన చిన్నపిల్లలకు కామెర్లు వచ్చినప్పుడు వైద్యులు చికిత్స కోసం వాడే 50వేల రూపాయలు విలువచేసే ఫోటో థెరపీ పరికరాన్ని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్ కార్యవర్గ సభ్యులతో కలసి సూపర్డెంట్ డా. సెల్వరాజన్ కి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు చికిత్స కోసం ఉపయోగపడే పరికరం అందించడం గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. మీరు అందిస్తున్నది సేవలు సమాజానికి చాలా ఉపయోగక%శీ% అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు డా. అంకిరెడ్డి, పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు హనుమంత రెడ్డి , సంగటి వీరారెడ్డీ , గోపాల్ రెడ్డి , ఆస్వర్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి





హిందూపురం మేజర్ న్యూస్ : రూరల్ మండలం సడ్లపల్లి చెరువులో ఈతకు వెళ్లి అయాన్ (13), రియాజ్ (15) అనే చిన్నారులు మృతి చెందారు. ఈ సంఘటన పలువురని కలచివేసింది. ఇవాళ మధ్యాహ్నం ఆటోనగర్ కు చెందిన నలుగురు చిన్నారులు సమీపంలో ఉన్న సడ్లపల్లి చెరువులో ఈతకు వెళ్లగా ఇద్దరు చిన్నారులు నీటి గుంతలో అన్ ఇరుక్కుపోవడంతో మరో ఇద్దరు పైకి వచ్చి కేకలు వేశారు. రోడ్డుపై వెళ్తున్న వారు చెరువు దగ్గరికి ఆ చిన్నారులను కాపాడేందుకు చెరువులోకి దూకారు. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు బురదలో చిక్కుకొని మృతి చెందారు. ఫైర్ స్టేషన్ కు సమాచారం తెలపడంతో వారు చెరువు దగ్గరకు వచ్చి చిన్నారుల మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. చిన్నారుల మృతిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటి పర్వంతమయ్యారు.

## మేకల కాపర్ల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో కలుషిత నీరు తాగడం వలన 35 మేకలు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పల సత్యానారాయణ రెడ్డి, వైసిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి ,నార్పల మండల ఎంపీపీ నాగేశ్వరావు యాదవ్, బండ్లపల్లి గ్రామానికి వెళ్లి మేకల కాపర్ల కుటుంబాన్ని పరామర్శించారు. అధికారులు స్పందించి వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైసిపి యువత పోరు.. సిగ్గు సిగ్గు...

**– ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎగ్గొట్టిన వైకాపా...**

**– జనసేన జిల్లా కార్యదర్శి సిద్దు**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కూడా గడవకముందే పురిటి నొప్పులు పడుతున్న వైసిపి యువత పోరు పేరిట నిరసన ర్యాలీలకు పిలుపునివ్వడం సిగ్గు సిగ్గు అంటూ జనసేన జిల్లా కార్యదర్శి, భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు అన్నారు. ఈనెల 12న వైసిపి యువత పోరు కార్యక్రమం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కడుపు కొడుతూ మధ్యాహ్నం భోజనం ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా...? ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా బకాయిలు ఉంచింది నిజం కాదా...? ఒక్కటంటే ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా..? ఇలా అనేక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పిన తర్వాత వైసిపి ఎలాంటి పోరుబాట పట్టిన ప్రజలు నమ్మేవారేమో కానీ... అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఇప్పటికైనా వైసిపి నాయకులు గ్రహించాలని సిద్దు సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



## నేడు శ్రీవారి కళ్యాణోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమద్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పాల్గొన్న శుద్ధ ఏకాదశి (సోమవారం) రాత్రి శ్రీవారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా రామచంద్రయ్య శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారు. కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీవారి కళ్యాణ వేదికను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సారథ్యంలో ఆలయ అధికారులు అలంకరణ చేయడంతో పాటు, వివిధ రకాల పుష్పా లు, మిరమిట్లు విద్యుత్ కాంతుల తో అలంకరణ గావించనున్నారు. శ్రీవారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి కదిరి ప్రాంత వాసులతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తనివి తీర వీక్షించడం జరుగుతుంది.

# వైసీపీ నుండి బీజేపీలోకి పలువురి చేరిక





**-కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన హరీష్ బాబు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోని 33వ వార్డు ప్రముఖ వైసీపీ నాయకులు కుంచపు రవి మరియు గుండగుల నరేశ్, తమ అనుచరులతో, మిత్రబృందంతో కలిసి ఆదివారం భారతీయ జనతా పార్టీలో (బీజేపీ) చేరారు. వీరికి మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గ బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిని చూసి ఆకర్షితులైన కుంచపు రవి, గుండగుల నరేశ్ తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారని తెలిపారు. ధర్మవరం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వీరు బీజేపీకి మద్దతు తెలిపారని హరీశ్ బాబు పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై హరీశ్ బాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరం నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. కేతిరెడ్డి ధర్మవరంలోని సందుల్లో తిరుగుతూ, ఎక్కడ అందమైన భవనాలు కనిపించినా వాటిని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చాలా చేశాడన్నారు., ప్రజా సంక్షేమం కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి, ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడు అంటూ మండిపడ్డారు. ఇలాంటి భూ అక్రమాలకు పాల్పడే వ్యక్తులను ప్రజలు అంగీకరించలేదు అందుకే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు. ధర్మవరంలో భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు త్వరలోనే తీసుకుంటామని తెలియజేశారు. ధర్మవరం ప్రజలు నిజమైన నాయకత్వ లక్షణాలు ఉన్నటువంటి సత్య కుమార్ యాదవ్ ని ఎంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి మహిళ నాయకురాలు కంచం లీలావతి, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజాల రాజు, కుంచపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బీసీ నాయకులు, తాడిమర్రి మండల అధ్యక్షులు రాము, అప్రాచెరువు వీరనారప్ప, మరియు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీష్ బాబు నోరు అదుపులో పెట్టుకో..

**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** బిజెపి నాయకులు హరీష్ బాబు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, రాష్ట్ర నాయకులు జింక చలపతి పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మధు విలేఖరుల సమావేశం లో హరీష్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ నీ స్థాయి గుర్తుపెట్టుకుని మాట్లాడు నువ్వు ధర్మవరానికి అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా వచ్చావ్ ఇక్కడ నువ్వు ఎప్పుడు ఉంటావో... ఎప్పుడు ఉడుతావో తెలీదు.. నువ్వు మా రామకృష్ణ ను విమర్శించే స్థాయి లేదు. గతంలో నువ్వు హైదరాబాద్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దగ్గర వుండి చేసినటువంటివి అన్నీ తెలుసు . గత ప్రభుత్వంలో అనేక అవినీతి ఆరోపణలు వున్న వారిని పక్కనే పెట్టుకొని ధర్మవరం లో భయబ్రాంతులకు గురిచేసి వ్యాపారస్తులతో ఎంత డబ్బులు వసూలు చేసారో అందరికీ తెలుసు. తాడిమర్రి మండలంలో ఆదాని హైడల్ పవర్ ప్రాజెక్ట్ పనుల దగ్గరికి వెళ్లి అడ్డుకోవడం నిజం కాదా అక్కడ వసూళ్లకు తెరలేపలేదా ఇలాంటి సంఘటనలు ఎన్నో గుమ్మడికాయల దొంగ అంటే నేను కాదంటూ ముందుగానే నీ భరతం పట్టే టైం వస్తుందని ముందుగానే ఉగిపోయి మాట్లాడుతున్నావ్ జాగ్రత్త... అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా, శ్రీనివాసులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్న పేగుకు కష్టం- కన్నతల్లికి కన్నీరు..

**- దిలావర్ వ్యాధిని ఛాలెంజ్ గా తీసుకున్న జిలాన్**

**- దైవమే నా ఆయుర్వేద వైద్య ఫలితం**

**- సేవకులు జిలాన్**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** కన్న పేగు కష్టంనికి కన్నతల్లికి కన్నీరు పెట్టిన ఘటన తాడిపత్రి పట్టణంలో ఎదురైంది.పట్టణంలోని జయనగర కాలనీ 13 వ రోడ్డులో నివసిస్తున్న మసూద్ వలి, సుల్తానా లకు ఒక కుమారుడు ,కూతురు సంతానం ఉన్నారు. ఆనందంగా జీవిస్తున్న ఈ కుటుంబంలో ఒక్కసారిగా కుమారుడు దిలావర్ రూపంలో సమస్యలు చుట్టుముట్టాయి. కుమారుడు దిలావర్ ఏడు సంవత్సరాల వయసులో ఆడుకుంటుండగా ఒక్కసారిగా కాళ్ళు చేతులు సచ్చుబడి కింద పడిపోయాడు.అప్పటినుండి తిరగని హాస్పిటల్ లేదు ,చేయని టెస్టులు లేవని తల్లి సుల్తాన ఆవేదనతో కన్నీరు మున్నీరు అవుతోంది. ఎక్కడికెళ్లిన ఏ వైద్యున్ని కలిసిన ఇది జెనెటిక్ సమస్య అని నయం కాదని చెప్పే వారని వాపోయింది. ప్రపంచంలో ఈ వ్యాధికి మందే లేదని తెలుసు కోవడానికి 3 ఎకరాలు పొలం అమ్ముకున్నామని కృంగిపోయింది. అయితే గత ఆరు సంవత్సరాల నుంచి పడ్డ నరకయాతనకు మా అన్న జిలాన్ రూపంలో దైవం తోడుగా నిలిచిందని తల్లి సుల్తాన్ తెలిపారు. మంచానికి పరిమితమై, వెనక్కి పూర్తిగా వంగిపోయి, మాటలు రాని నిస్సహాయ స్థితిలో ఉన్న నా బిడ్డకు ఆయుర్వేద రూపంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దైవ సేవతో జిలాన్ చేసే ఆయుర్వేదం భగవంతుని దయతో ఆ కుమారుని మామూలు స్థితికి తెచ్చారని అర్థం వ్యక్తం చేసింది.



దైవమే నా ఆయుర్వేద వైద్య ఫలితం- సేవకులు జిలాన్

వైద్యులకు సవాల్ చేస్తూ మందే లేని వ్యాధి నయం చేస్తానని అంటున్నాడు జిలాన్.

నాగపూర్ తాజుద్దిన్ బాబా ఆశీస్సులతో నయంగాని రోగాలను నయం చేస్తానని తాడిపత్రి మండలం తెరన్నపల్లికి చెందిన జిలాన్ వైద్య రంగానికి సవాల్ విసురుతున్నారు. దానికి సంభందించి సాక్ష్యాలను మీడియా పరంగా ప్రజలకు వివరిస్తున్నాడు. అందులో భాగంగా అతను చెప్పిన నమ్మ లేని నిజాలు ఇలా ఉన్నాయి.సేవకుడు జిలాన్ మాట్లాడుతూ పెద్దగా చదువు లేక పోయిన చుట్టు ప్రక్కల దొరికే వన మూలికలతో ఇటువంటి సమస్యలను పరిష్కారం చూపుతున్నానన్నారు. బాధితుడి దిలావర్ సమస్యను ఛాలెంజింగ్ తీసుకున్నానని తెలియజేశారు. కొన్ని వ్యాయమ పరికరాలు కొనాలి అవి లక్షల్లో ఖర్చు అవుతాయి. దాతలు కానీ, ప్రభుత్వం కానీ సహకరిస్తే ఉచితంగా సేవలందించి భాదితులు జీవితాల్లో వెలుగులు నింపుతానని వైద్యరంగానికి సవాల్ విసురుతున్నాడు.దీనికి వైద్యాది కారులు ఏ ఏమి సమాధానం చెపుతారో వేచి చూడాల్సిందే.

## కుక్కల దాడిలో ఐదు మందికి గాయాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో పలు ప్రాంతాలలో కుక్కుల దాడిలోఐదు మందికి తీవ్రగాయాలయ్యాయి. దారి వెంట వెళ్తున్న వారిపై ఉన్నఫలంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. లోనికోటకు చెందిన ఇమామ్ హుస్సేన్, శారద నగర్ కు చెందిన రెడ్డమ్మ, గాంధీనగర్ కు చెందిన ప్రభాస్, గొట్లూరుకు చెందిన జీవన్ కుమార్ అనే బాలుడితోపాటు మరొకరిపై కుక్కలు దాడి చేసితీవ్రంగా గాయపరిచాయి. దీంతో గాయపడిన వారు హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి ఇంజక్షన్లు వేశారు. కుక్కలు వీధులలో స్వైరవివాహరం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, వీటిని మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

**స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పన్నెండవ పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. వి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో పెనుకొండ డివిజన్ కోర్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదకొండవ పిఆర్సీ జూన్ ముప్పై 2023 నాటికి పూర్తయిందని జులై నుండి నూతన పిఆర్సీ అమలు కావాల్సి వుందని కాని ఇంతవరకు పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం కమీషన్ ఏర్పాటు చేసి కమీషనర్ ను మాత్రమే నియమించి సిబ్బందిని నియమించకపోవడంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని భవిష్యనిధి, ఎపిజిఎల్ఐ లోన్లు, సరండర్ లీవ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటును స్వాగతిస్తున్నామని కాని బలవంతపు విలీనాలను, ప్రాథమికోన్నత పాఠశాలల రద్దును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె కిష్టప్ప, పెనుకొండ డివిజన్ నాయకులు యన్ శ్రీనివాసులు, హెచ్.బాబు, కె.కాలయ్య, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## వదాన్య టాలెంట్ టెస్ట్-2024లో శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వధాన్య జన సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గణిత టాలెంట్ టెస్ట్- 2024 లో ధర్మవరానికి చెందిన శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీ సత్య సాయి జిల్లా మొదటి స్థానంతో పాటు టాప్ 10 లోపు ఐదు స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. ఎం.నరసింహులు, మొదటి ర్యాంకు (రూ.25,000 నగదు బహుమతి), ఎస్.కరీముల్లా, ఆరవ ర్యాంకు ( రూ.7500 నగదు బహుమతి), కె. గౌతం కృష్ణ, ఏడవ ర్యాంకు ( రూ.7500 నగదు బహుమతి), కె. విష్ణువర్ధన్, 9వ ర్యాంకు ( రూ.5000 నగదు బహుమతి, జి.రెడ్డి చరణ్ దేవా, పదవ ర్యాంకు10%ష్ట్ర% ( రూ.5000 నగదు బహుమతి) చొప్పున వదాన్య జన సొసైటీ ప్రతినిధులు అనంతపురం పంగల్ రోడ్ లోని ఆర్డిటి పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.




## మున్సిపల్ కార్మికుల పనులు, నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించొద్దు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత,నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రైవేట్ కంపెనీలకు/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( ఆధ్వర్యంలో మార్చి 11 న నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేయడం చేశారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు,మున్సిపల్ కార్మికుల నిర్వహణ ప్రైవేటు కంపెనీలకు/ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలన్నారు,వేతనాలు ఇవ్వడం నిర్వహణ పూర్తిగా మున్సిపల్ శాఖ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెరగక చాలా నష్టపోయారని వేతనాలు పెంపుకై గత సమ్మె నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలన్నారు. నగరాల్లో,పట్టణాల్లో జనాభా పెరిగిందని కార్మికుల సంఖ్య గత 15 సంవత్సరాల నుండి అలానే ఉందన్నారు,కావున జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు,ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లు%ు%వాచ్మెన్ల వేతనాలు పెంచలేదని సత్వరం వీరికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు,ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు ప్రసాద్,నాగేంద్ర బాబు, తిరుమలయ్య, ఎర్రప్ప, నాయకులుశివా, నాగేంద్ర, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సును జయప్రదం చేయండి

### – కరపత్రాలు విడుదల చేసిన హంద్రీనీవా పరిరక్షణ కమిటీ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం కేంద్రంలోని శివరావు కళ్యాణ మండపంలో రేపు జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని హంద్రీనీవా పరిరక్షణ కమిటీ సభ్యులు కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు, ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ్న అనంతపురం జిల్లాకు ప్రాణప్రదమైన హంద్రీనీవా కాల్వకు పైప్ లైనింగ్ చేయడం అంటే అనంతపురం జిల్లా రైతాంగానికి తీవ్ర మైన నష్టం అని తెలిపారు, మన జిల్లాలో కూడేరు మండలంలో అతి తక్కువ వర్షపాతం నమో అయ్యే ప్రాంతం అని హంద్రీనీ వ పైప్ లైనింగ్ నిర్మాణం వల్ల బోర్లు ఇంకిపోయి రైతులకు ఆత్మహత్య శరణ్యము అని వెంటనే పైప్ లైన్ నిర్మాణం నిలుపుదల చేయాలనే ఉద్దేశంతోరైతు సదస్సు సమావేశమును ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సదస్సుకు పెద్ద ఎత్తున రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి యూత్ కన్వీనర్ కేశన్న బీసీ సెల్ ఉపాధ్యక్షులు దేవాంజినేయులు వైస్ ఎంపీపీ తోపుదుర్తి రామాంజి నేయులు బీసీ సెల్ జిల్లా నాయకులు విజయభాస్కరరెడ్డి వాలెంటీర్స్ విభాగం మండల అధ్యక్షులు రైతు సంగం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి వి శివారెడ్డి రైతు సంగం కార్యదర్శి వీరప్ప రైతు సంగం నాయకులు రాయుడు , జిల్లా కార్యదర్శి యం సంజప్ప మండల అధ్యక్షులు జె రాజేష్ అరుణదయ సంగం వెంకటేష్ సిపిఐ నాయకులు ఈశ్వరయ్య ఎడమల కురుబ అలివిగొండ చంద్రశేఖర్ మండల కార్యదర్శి వేణుగోపాల్ ఈటిగౌని రామమూర్తి సింగంపల్లి శివ బ్రహ్మానపల్లి రామచంద్రారెడ్డి రైతు నాయకులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామానికి చెందిన ఉప్పర మూర్తి కుమార్తె అనిత(18) ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ట్రైని డిఎస్పీ ఉదయపావని, రూరల్ సీఐ రాజకుమార్ అక్కడకు చేరుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థలాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు . కుటుంబ సభ్యులను విచారించగా, యువతి అనిత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుందని, ఒక వారం నుండి జ్వరం, కడుపునొప్పితో బాధపడుతూ, పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం కూడా పట్టణంలోని వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లి వచ్చిన తర్వాత మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో యువతీ అనిత చున్నీతో ఉరి వేసుకుని చనిపోయిందన్నారు.

# గత ఇంటి బిల్లుల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** గత టిడిపి ప్రభుత్వం లో నిరుపేదలకు ఒక్క ఇల్లు మంజూరు కాగా, ప్రభుత్వం అందించే సాయం చాలకపోవడంతో అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న వాటికి సంబంధించిన పూర్తి బిల్లులు నేటికీ అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, కూటమి ప్రభుత్వమైన బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గత ప్రభుత్వం మండలంలోని 1213 మంది నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు ఆర్థిక స్తోమత లేకపోయినా తమ చిరకాల వాంఛ నెరవేరుతుందని ఆలోచనతో అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని బిల్లుల కోసం ఎదురు చూస్తుండగా, 2019 ఎన్నికలు రావడం వైకాపా అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణాలలో అక్రమాలు జరిగాయి అం టూ, రాజకీయ కారణాల వలన అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభు త్వం బకాయి బిల్లులు మంజూరు, వాటి ప్రగతిని పక్కన పెట్టడం జరిగిందన్నారు. తద్వారా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదా రులు బిల్లుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఎటువంటి సమాచారం లేకపోవడం, ఇల్లు నిర్మించుకున్నామన్న ఆశ నెర వేరిన ప్రభుత్వ సాయం అందకపోవడంతో, ఇళ్ల నిర్మాణాలు కోసం చేసిన అప్పులు భారంగా మారి దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోనికి రావడం, గత పక్క ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, వాటి ప్రగతిపై నివేదిక అందించాలని తెలపడంతో తమలో ఆశలు చిగురించాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు పక్కా ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడం, వాటి ప్రగతిని ఆన్లైన్ లో నమోదు చేయడం తో బిల్లులు చేతికి వస్తా యని ఆశపడగా నేటికీ వాడి బిల్లులు రాకపోవడంతో నిరాశకు గురి అవుతున్నారన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించిన పనులను గుర్తించి వాటి బిల్లులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరారు. ప్రభుత్వ నివేదికల మేరకు మండలానికి సుమారు.1213 ఇల్లు మంజూరు కాగా వాటి లో 188 ఇల్లు పూర్తి అయి లబ్ధిదారులు నివాసాలు ఉన్నారని, 290 ఇల్లు నిర్మాణాలు మొదలు కాలేదని, 135 పునాది స్థాయి లో, 197 పునాది పూర్తి జరిగినట్లు, 120 గోడల వరకు, 364 స్లాబ్ దశలో ఉన్నట్లు గుర్తించి నివేదికలు పంపినట్లు అధికా రులు తెలిపారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణా నికి రెండు లక్షల రూపాయలు, ఇతరులకు 1.50 లక్షల రూపాయలు యూనిట్ ధర గా ప్రకటించడం జరిగింది.

ప్రభుత్వం అందించే సహాయం ఇంటి నిర్మాణానికి చాలక పోవడంతో లబ్ధిదారులు రుణాలు చేసి ఇల్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. అనివార్య కారణాల వలన ఇంటి నిర్మాణం పూర్తి చేయని లబ్ధిదారులను గురించి మిగిలిన వాటికి ప్రస్తుత ధరల మేరకు నిధులు మంజూరు చేయాలని కోరారు, గత ప్రభుత్వంపై కక్షతో ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తూ వైకాపా ప్రభుత్వం చేపట్టిన విధానం కారణంగా పక్కా జిల్లా నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యాయమని, కూటమి ప్రభుత్వమైన తమ బాధలను గుర్తించి ఒకాయి బిల్లులను సత్వరమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఫీజు రియంబర్స్మెంట్‌కు తూట్లు పొడిచిన ఘనత చంద్రబాబుది

- 9 నెలల పాలనలో హామీలు ఒక్కటీ అమలు చేయలేదు
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే 12న యువత పోరు
- నగర మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తీసుకువస్తే 2014లో అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు తూట్లు పొడిచి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.తన క్యాంప్ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ ఎస్సి సెల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నరసింహులు, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.గతంలో ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలు,యువత, విద్యార్థులు,నిరుద్యోగులు, చూసి చలించి ఇచ్చిన హామీలలో భాగంగా 2019 లో విద్యా దీవెన,వసతి దీవెన ప్రవేశపెట్టి .ప్రతి యేటా విద్యా దీవెనకు రూ.2800 కోట్లు,వసతి దీవెనకు రూ.1100 కోట్లు కేటాయించి ప్రతి 3 నెలలకు ఒకసారి తల్లుల అకౌంట్ లలోకి నగదును జమ చేసిన ఘనతను సాధించారన్నారు.విద్యా వ్యవస్థ బలోపేతం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టి నాడు నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు.ఇంగ్లీషు మీడియం,3వ తరగతి నుండి సబ్జెక్టు టీచర్ లు ఏర్పాటు,ట్యాబ్ లు పంపిణీ చేశారన్నారు.కూటమి 9 నెలల పాలనలో మాటలు తప్పా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల గురించి పట్టించుకోవడం లేదన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో కొందరు విద్యార్థులు కళాశాలలు వదలి పనులకు వెళ్తున్నారని,మరికొందరు చదువులు పూర్తి అయినా సర్టిఫికేట్ లు అందక ఉద్యోగాలకు వెళ్లని పరిస్థితి ఉందని రాష్ట్ర వ్యాప్తంగా11 లక్షల మంది విద్యార్థులు కూటమి నేతల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,తొలి సంతకం చేసినా డీఎస్సీ విడుదల లేదని,అమ్మకు వందనం అమలు కాలేదని కేవలం వైసీపీ నేతలపై విమర్శలు తప్పా హామీల అమలుపై దృష్టి సరించలేదని ఆయన విమర్శించారు.విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 12న జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందించే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సి సెల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన హామీలను ప్రజాపక్షంగా ప్రశ్నించేం దుకు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా అడుగుతుంటే ఇవ్వకుండా దుర్మార్గంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.11 స్థానాలు వస్తే ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు.

మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ మాట్లాడుతూ అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి నేతలకు దక్కుతుందని విమర్శించారు.ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, రహంతుల్లా, వైసీపీ నాయకులు దాదు పాల్గొన్నారు.

# టెట్‌లో అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టెట్ లో అర్హత సాధించిన ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులందరికీ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వాలని ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువులు పూర్తి చేసుకొని డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నారని, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్ల ద్వారా జిల్లాలో ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నారని, అయితే కేవలం ఒకటి, రెండు సెంటర్లు ద్వారా కాకుండా టెట్ లో అర్హత సాధించిన ప్రతి ఎస్సీ విద్యార్థికి డీఎస్సీ కోచింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ఎస్టీ విద్యార్థులకు కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అర్హులను ఎంపిక చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ శిక్షణలో మంచి ఫ్యాకల్టీ, విద్యార్థులు ఎక్కువగా శిక్షణ తీసుకుంటున్న కోచింగ్ సెంటర్లకే ఎంపిక చేస్తే డీఎస్సీలో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉద్యోగాలకు ఎంపిక అవుతారని తెలిపారు. కోచింగ్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వకపోతే నేరుగా ఎస్సీ, ఎస్టి స్టడీ సెంటర్ల ద్వారానే మంచి ఫ్యాకల్టీ తో శిక్షణ ఇవ్వాలని సుదర్శన్ డిమాండ్ చేశారు.



# కూటమి ప్రభుత్వంతోనే ఎస్టీ రిజర్వేషన్ కల సాకారం

## - ఎస్టీ పునరుద్ధరణ వాల్మీకి రిజర్వేషన్ సాధన ఆర్గనైజేషన్

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రస్తుత కూటమి ప్రభుత్వంతో వాల్మీకుల చిరకాల కోరిక అయిన ఎస్టీ రిజర్వేషన్ కల సాకారం అయ్యే అవకాశం ఉందని ఎస్టీ పునరుద్ధరణ వాల్మీకి రిజర్వేషన్ సాధన ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని కోటలో ఉన్న మారెమ్మ గుడి లో ఆదివారం తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుడు వాల్మీకి నీరుగంటి శ్రీనివాసులు, కావలి రవి, కావలి ఈశ్వర్, ఆంజనేయులు, మల్లికార్జున, వాల్మీకి పవన్, ఆర్ట్స్ నాగరాజు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఎస్టీ రిజర్వేషన్ కోరిక నెరవేర్చే అవకాశం ఉందని తెలిపారు.ఎస్టీ పునరుద్ధరణ రిజర్వేషన్ ఏ విధంగా సాధించాలన్న అంశాలపై చర్చించడానికి ఇకపై ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా వాల్మీకి కుటుంబసభ్యులు ఏకతాటిపైకి రావాలని కోరారు. భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తుకై మన తరం ఉద్యమంచి ఎస్టీ రిజర్వేషన్ సాధించుకుందామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి వాల్మీకుల కష్టాలను వివరిస్తూ తక్షణమే వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడడం సంతోదాయకమన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎంపీ అంబికాలక్ష్మినారాయణ వాల్మీకి కులపెద్దలుగా కూటమి ప్రభుత్వంలో ఉన్నారని, వారి సహకారంతో మన కల సాకారం కావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు..

# రైతాంగ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయం ముట్టడి : సిపిఎం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రైతాంగ సమస్యల పరిష్కారానికి సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలెక్టర్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న కోరారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిపిఎం నాయకులు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయ మోటార్లకు ఏర్పాటుచేసి ట్రాన్స్ఫార్మర్ల ధర తగ్గించడం, విద్యుత్ అదనపు చార్జీలు తొలగించడం, సక్రమంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేపట్టడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్మించాలని, జీకే పల్లి రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్లు 50. 49 ఏ, 33 బి, 51 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడాలని, చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలని, కేజీబీవీ కాలనీలో సౌకర్యాలు కల్పించాలని, ముదిగుబ్బ పట్టణంలో స్మశాన వాటికి ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం లో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు, నిర్లక్ష్యం వహించిన ఆందోళనను పెద్ద ఎత్తున చేపడతామన్నారు.

# రైతాంగ సమస్యలపై నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాకు తరలిరండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని మిరప, పత్తి, పప్పు శనగ, సీడ్ జొన్నరైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 2024-25 ఖరీఫ్, రబీలో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించి, రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని నేడు ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాకు రైతులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తరిమెల నాగరాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు ఆదివారం ఒకప్రకటనలో పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ రైతుసంఘం, సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి రైతులు పండించిన పంటలను పరిశీలించినట్లు వారి కష్ట, నష్టాలను అడిగి తెలుసుకున్నామన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ధర్నాలో డిమాండ్ చేస్తు కలెక్టర్‌కు వినతిపత్రం అందించనున్నట్లు వారు తెలిపారు.

# కోట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణంలో గల శ్రీ కోట వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని. అనంతరం మడకశిర బి,రాయపురం, జమానిపల్లి, గ్రామాలలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న,ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అశ్వత్ నారాయణ,మాజీ ఎంపీపీ ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,రైతు సంఘం అధ్యక్షులు, రాజగోపాల్, నరసేగౌడ, బాలు, తదితరులు,పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టానికి చేసిన సవరణలను వెనక్కి తీసుకోండి

## - డిపిడిప చట్టంలోని సెక్షన్ 44(3)ని అమలు చేయవద్దు - ఆర్టిఐ అవేర్నెస్ కమిటీ

హిందూపురం మేజర్ న్యూస్ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ద్వారా ఆర్టీఐ చట్టానికి చేసిన సవరణలను వెనక్కి తీసుకోవాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ అవేర్నెస్ కమిటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ పి. హబీబ్ ఉర్ రహమాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రహమాన్ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంటు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం (డిపిడిపి చట్టం) లోని సెక్షన్ 44(3) ద్వారా ఆర్టీఐ చట్టాన్ని సవరించింది. తద్వారా సమాచార హక్కు చట్టం బలహీన పడుతుంది.దేశ వ్యాప్తంగా లక్షలాది మంది భారతీయ పౌరులు ప్రభుత్వాల ద్వారా తమకు అవసరం వున్న సమాచారాన్ని హక్కుగా పొందుతున్నారు. అలాగే ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచడానికి పౌరులకు వున్న ఒకేఒక్క చట్టం సమాచార హక్కు చట్టం.ప్రస్తుతం డిపిడిపి చట్టం సెక్షన్ 44(3) ద్వారా ఆర్టీఐ చట్టం లోని సెక్షన్ 8(1)(జె) కు చేసిన సవరణ ద్వారా అన్ని రకాలైన వ్యక్తిగత సమాచారాన్ని సమాచార హక్కు పరిధి నుండి మినహాయించాలని చూస్తుంది. ఇంతకు మునుపు వ్యక్తిగత సమాచారం ఏదైనా ప్రజా కార్యకలాపాలకు లేదా ప్రజా ప్రయోజనాలకు సంబంధం లేకుంటే మాత్రమే తిరస్కరించబడు తుందని లేదా వ్యక్తిగత గోప్యత హక్కుకు కారణం లేకుండా భంగం కలిగిన సందర్భాల్లో మాత్రమే సమాచారం మినహాయింపు అన్న చట్టంలోని నిబంధనలను ఇది తొలగిస్తుంది. అంతేకాకుండా ఈ సవరణ ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 8(1)కి ఒక ముఖ్యమైన నిబంధనను కూడా తొలగిగిస్తుంది, ఇది "పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభకు తిరస్కరించలేని సమాచారాన్ని ఏ వ్యక్తికీ తిరస్కరించకూడదు" అన్న నిబంధనను




తొలగిస్తుంది.డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టంలోని సెక్షన్ 1(2) డిపిడిపి చట్టంలోని నిబంధనలు అమలులోకి వచ్చే తేదీని ప్రకటించే అధికారాన్ని కేంద్రప్రభుత్వానికి ఇస్తుంది. వేర్వేరు నిబంధనలకు వేర్వేరు తేదీలను నియమించవచ్చు. అందువల్ల డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3)ని అమలుచేయద్దని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అందులకు గాను రాష్ట్ర వ్యాప్తముగా వున్న ఆర్టీఐ కార్యకర్తలు, ఆర్టీఐ సంస్థలు, ఆర్టీఐ చట్టం పై అవగాహన వున్న ప్రజలందరూ డిపిడిపి చట్టం లోని సెక్షన్ 44(3) అమలు జరగకుండా తిరస్కరించాలని కోరుతున్నాను. ఇందులకు గాను రాష్ట్ర వ్యాప్తంగా తొందరలో మా సంస్థ ఆధ్వర్యంలో కార్యచరణను ప్రకటిస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్త శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు ఏటూరి చిన్నపోతలయ్య, రెవిన్యూ డివిజన్ అధ్యక్షులు షేక్ అయాజ్ , హిందూపురం మండల అధ్యక్షులు వి.చంద్రశేఖర్, హిందూపురం మండల సెక్రటరీ కె.మనోజ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతపోరు విజయవంతం చేయండి

శింగనమల,మేజర్ న్యూస్ :విద్యార్థి, యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 12వ తేదీన అనంతపురంలో 'యువత పోరు' నిర్వహించనున్నట్లు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువతను భాగస్వాముల్ని చేసుకుని పోరుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. శింగనమలలో వైసీపీ నేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేదలకు విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేస్తోందని తెలిపారు. విద్యా దీవెన, వసతి దీవెన, తల్లికి వందనం పథకాలు మాయం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తూ చేపట్టే 'యువత పోరు'ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో



సిద్దరాచర్ల సర్పంచ్ సాకే రామాంజినేయులు,వైసిపి నాయకులు నవీన్, రంగస్వామి ఆచారి, గాండ్ల నరసయ్య,బెస్త ప్రసాద్ ,బోయ వెంకటప్ప, మురళి, రాజు రాయల్ ,బోయ నాగ,అప్పేచెర్ల అబ్దుల్ ,లక్ష్మినారాయనరెడ్డి,నాగేంద్ర రెడ్డి,ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

# "యువత పోరును జయప్రదం చేయండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్‌లో ఫీజురియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఈనెల 12న వైఎస్ఆర్‌సీపీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి విజయవంతం చేయాలని వైఎస్సార్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి కావస్తున్న ప్రజలకు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలు ఇవ్వక ఖజానా ఖాళీ గా ఉందని, ప్రజలకు సంక్షేమ పథకాలు తక్షణమే ఇవ్వలేమని చెప్పడం శోచనీయం, ఇచ్చిన హామీలను అమలు చేయలేని కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. 12న యువ పోరు కార్యక్రమానికి యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# శిల్పారామంలో భరతనాట్య నృత్య ప్రదర్శనలు



అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : నగరంలోని శిల్పారామంలో ఆదివారం ం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో తాత్విక సాయి బృందం సభ్యులు అనంతపు రము వాస్తవ్యులు భరతనాట్య నృత్య ప్రదర్శనలు సాయంత్రం 5:30 గం.ల నుండి రాత్రి 7:00 గం.ల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు శిల్పారామం పరిపాలక అధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. కళాకారులు తాత్వాకసాయి, అక్షయ, మేఘ, వర్షిణిలు అదిదేవుడు, ఇదిగోబద్రది, బాలిత్రిపురసుందరి,శివసుత్తి, గుమ్మనీశృతి, తిల్లన, విశాలలోచన గీతాలకు నృత్యాలు వీక్షకులను ఎంతో అకట్టుకున్నాయి.

## మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి

## - తెలుగు యూత్ అధ్యక్షులు గుత్తా ప్రసాద్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమానికి విచ్చేయుచున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలుకు కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు యువత అధ్యక్షులు గుత్తా ప్రసాద్ కోరారు.

# జనసేన ఆవిర్భావ సభ లాజిస్టిక్స్ కమిటీ సభ్యుడిగా పత్తి చంద్రశేఖర్..

**– క్రియాశీలక విధులకు లభించిన గుర్తింపు...**

**– ఆవిర్భావ సభను విజయవంతం చేస్తాం..**

**– జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : దాదాపు దశాబ్దానికి పైగా ఎన్నో అవరోధాలు ఎదుర్కొని కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పండగ వాతావరణం లో జనసేన పార్టీ ఈనెల 14వ తేదీన జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తోంది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఆ పార్టీ అధిష్టానం 14వ తేదీన పిఠాపురం వేదికగా ఆవిర్భావ సభను నిర్వహించేందుకు చక చక ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే వివిధ కమిటీలను వేయగా.. పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ సమర్థవంతంగా పనిచేస్తున్న మరి కొంతమందికి అవకాశం కల్పిస్తూ రెండో జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ కు లాజిస్టిక్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.



ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎవరు ఈ సభకు రావాలన్న వారికి వాహనాలను సమకూరుస్తామని, భారీ సంఖ్యలో తరలి వెళ్లి జనసేన పార్టీ ప్రభంజనాన్ని పిఠాపురం వేదికగా చాటుతామని పత్తి చంద్రశేఖర్ అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు, జనసేన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.